News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :215 | ఖమ్మం | సోమవారం సెప్టెంబర్ 15, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

- ఆసిఫ్‌నగర్ నాలాలో కొట్టుకుపోయిన మామ, అల్లుడు..
- వినోభానగర్ కాలువలో పడి యువకుడు..
- ఆదివారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు దంచికొట్టిన వాన
- ముషీరాబాద్‌లో 12.10 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదు
- రోడ్లన్నీ జలమయం.. నిలిచిపోయిన ట్రాఫిక్



# హైదరాబాద్‌లో వర్షం బీభత్సం

హైదరాబాద్ సిటీ/మెహిదీపట్నం/ముషీరాబాద్? వెలుగు: హైదరాబాద్? నగరంలో కుండపోత వానపడింది. ఆదివారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు భారీ వాన దంచికొట్టడంతో జనజీవనం అస్తవ్యస్థంగా మారింది. ముషీరాబాద్‌లో అత్యధికంగా12 సెంటీమీటర్లకుపైగా వర్షపాతం నమోదైంది. మారేడ్‌పల్లి, షేక్?పేట, కాప్రా పరిధిలో 9 సెంటీమీటర్లకుపైగానే వర్షపాతం రికార్డయ్యింది. వాతావరణ శాఖ అధికారులు ఆరెంజ్ అలర్ట్? జారీ చేశారు. ఆదివారం సెలవు కావడం, ఇండియా, పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ ఉండడంతో జనాలు పెద్దగా బయటకు రాకపోవడంతో ముప్పు తప్పింది. అయినా, హబీబ్‌నగర్ పీఎస్?పరిధిలోని అఫ్జల్‌సాగర్‌లో ఇంటి బయట ఉన్న వస్తువులను లోపలికి తీసుకువస్తూ మామ, అల్లుడు నాలాలో కొట్టుకుపోయారు. మామ రామ (25) నాలాలో కొట్టుకుపోవడం చూసిన అల్లుడు అర్జున్?(26) కూడా నీళ్లలోకి దిగాడు. దీంతో ఇద్దరూ గల్లంతయ్యారు. ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ ఘటనా స్థలానికి వచ్చి, వివరాలు తెలుసుకున్నారు. పోలీసులతోపాటు బల్దియా, హైడ్రా సిబ్బంది గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అర్జున్‌కు భార్య, నలుగురు పిల్లలు ఉండగా, రామాకు కూడా భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. కాగా, లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లు, కాలనీల్లోకి నీరు రావడంతో చాలా మంది ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల సెల్లార్లు నీళ్లతో నిండిపోయాయి. మెయిన్?రోడ్లపై మోకాళ్ల నుంచి నడుంలోతు వరకు నీరు చేరడంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది. పలు ప్రాంతాల్లో వాహనాలు నీటిలో మునిగాయి. ఫ్లై ఓవర్లపైన కూడా మోకాళ్లలోతు నీరు నిలిచింది. దీంతో డీఆర్ఎఫ్ మాన్సూన్ టీమ్స్ రంగంలోకి దిగాయి. వర్షపునీరు చేరిన ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టారు.

### ముషీరాబాద్ విలవిల

ముషీరాబాద్‌లో భారీ వర్షానికి బాపూజీనగర్, ఎంసీహెచ్?కాలనీల్లోకి భారీగా వరద నీరు చేరింది. ఇండ్లు, రోడ్లపై వర్షపు నీరు పోటెత్తడంతో వాహనాలు కొట్టుకుపోయాయి. చిక్కడపల్లి పీఎస్ ఎదురుగా వివేక్ నగర్ లోని ఓ అపార్ట్‌మెంట్‌లోకి వరద చేరింది. ఇందిరా పార్క్, దోమలగూడ, అశోక్ నగర్, ఆర్టీసీ ఎక్స్ రోడ్ వరద

వివరాలు 2లో..



# ‘జూబ్లీహిల్స్’లో గెలిచి తీరాలి

- పథకాలు, పనులపై ఇంటింటికి వెళ్లి ప్రచారం
- పోలింగ్ కేంద్రాల వారీగా ప్రణాళికలు
- నియోజకవర్గ నేతలకు, మంత్రులకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం
- అభ్యర్థి ఎంపికను అధిష్ఠానం చూసుకుంటుందని స్పష్టీకరణ

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయా లని... కాంగ్రెస్ కచ్చితంగా గెలిచి తీరాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో మంత్రులు, నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇన్‌ఛార్జులు, ఇతర నేతలతో సీఎం సమావేశమై ప్రచార వ్యూహంపై చర్చించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, వివిధ డివిజన్ల ఇన్‌ఛార్జులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ

వివరాలు 2లో..

## ఐదేళ్లుగా విమోచన దినోత్సవాన్ని

# కేంద్రమే నిర్వహిస్తోంది



- తెలంగాణ విమోచన దినోత్సవంపై కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో విమోచన దినోత్సవ వేడుకలు
- ప్రత్యేక ఫొటో ప్రదర్శనను ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- గత ఐదేళ్లుగా కేంద్రమే వేడుకలు నిర్వహిస్తోందన్న కిషన్ రెడ్డి
- నిజాం నిరంకుశ పాలనపై పోరాటాలను గుర్తుచేసేలా ప్రదర్శన
- 17న జరిగే ఉత్సవాలకు ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అధికారిక కార్యక్రమాలు

హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకల్లో భాగంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రత్యేక ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేశారు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

వివరాలు 2లో..

## నేను శివ భక్తుడిని, విమర్శల విషాన్ని దిగమింగుతా మోదీ


- అసోం పర్యటనలో కాంగ్రెస్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రధాని
- భారతరత్న భూపేన్ హజారికాను కాంగ్రెస్ అవమానించిందని ఆరోపణ
- దర్రాంగ్ జిల్లాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన
- మెడికల్ కాలేజీ, రింగ్ రోడ్డు, వంతెన నిర్మాణ పనులకు శ్రీకారం
- నుమాలిగఢ్‌లో బయో-ఇథనాల్ ప్లాంట్‌ను ప్రారంభించనున్న మోదీ

వివరాలు 2లో..



# ప్రాణాల కంటే ఆటలు ముఖ్యమా?

## నీరు-రక్తం కలిసి ప్రవహించవని అన్నారు, మరి రక్తం-క్రికెట్ కలుస్తాయా.



హైదరాబాద్, సెప్టెంబర్ 14: దుబాయ్ లో ఆసియా కప్ లో భారత్ -పాక్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ పై దేశ వ్యాప్తంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పహల్గామ్ ఘటన, ఆపరేషన్ సింధూర్ తరువాత పాక్ పైన దేశ వ్యాప్తంగా ఆగ్రహావేశాలు కనిపిస్తున్నాయి. సాధారణంగా భారత్ - పాక్ మ్యాచ్ కు కనిపించే స్పందన ఈ సారి కనిపించటం లేదు. రక్తం - క్రికెట్ కలిసి ఆడతాయా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓ వైసీ ఈ మ్యాచ్ వేళ సంచలన వ్యాఖ్యలు చేసారు.

వివరాలు 2లో..



# వాహనాల వరద

- రాష్ట్రంలో 1.77 కోట్లకు చేరిన సంఖ్య
- 23 లక్షలు దాటిన కార్లు
- ఏటా కొత్తగా రోడ్డెక్కుతున్నవి 9 లక్షలకు పైమాటే
- 2014తో పోలిస్తే 150 శాతం వృద్ధి

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రకాల వాహనాల సంఖ్య 1.77 కోట్లు దాటింది. ఇందులో ప్రతి మూడు వాహనాల్లో రెండు మోటారు సైకిళ్లు. కార్లు రెండో స్థానంలో ఉన్నాయి. ఆ తర్వాత మూడో స్థానంలో ట్రాక్టర్లు, ట్రైలర్లు.. నాలుగో స్థానంలో గూడ్సు వాహనాలు, ఐదో స్థానంలో ఆటోలున్నాయి. 2014లో ఉన్న 71.52 లక్షల వాహనాలతో పోలిస్తే ప్రస్తుతం 150 శాతం పెరిగాయి. 2025 మార్చి 31 వరకు రాష్ట్రంలో మొత్తం వాహనాలు

వివరాలు 2లో..

# 200 రోజులు గడిచినా మృతదేహాలు వెలికితీయరా?

## రేవంత్ సర్కారుపై కేటీఆర్ ఫైర్

- ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలి 200 రోజులు పూర్తి
- ఆరుగురు కార్మికుల మృతదేహాలు ఇంకా వెలికితీయని ప్రభుత్వం
- కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర విమర్శలు
- బాధితులకు పరిహారం కూడా ఇవ్వలేదని ఆరోపణ
- ఈ ఘటనపై బీజేపీ మౌనాన్ని ప్రశ్నించిన కేటీఆర్
- అధికారంలోకి రాగానే బాధితులకు న్యాయం చేస్తామని హామీ



వివరాలు 2లో..

# ప్రముఖ నటి ఊర్వశి రౌతేలాకు ఈడీ నోటీసులు

- అక్రమ బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ దూకుడు
- మాజీ ఎంపీ, నటి మిమీ చక్రవర్తికి సమన్లు జారీ
- బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలాకు కూడా విచారణకు పిలుపు
- ఢిల్లీలో వేర్వేరు తేదీల్లో హాజరుకావాలని ఆదేశం
- గతంలోనే క్రికెటర్లు ధావన్, రైనాల విచారణ
- 1xBet యాప్ మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు




వివరాలు 2లో..

### సింగూరు, మంజీరాకు భారీగా వరద ..

# మంజీరా ఏడు గేట్లు, సింగూరు ఒక గేటు ఓపెన్

గ్రేటర్ హైదరాబాద్‌నగరానికి తాగునీరు అందించే ప్రధాన జలాశయాలైన సింగూరు, మంజీరాకు భారీ ఎత్తున వరద నీరు వచ్చి చేరుతోంది. సింగూర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు ప్రాజెక్టులోకి 15 వేల క్యూసెక్కులు వరద నీరు వస్తున్నట్టు అధికారులు తెలిపారు. దీంతో ఆదివారం మంజీరా బ్యారేజీ 7 గేట్లు, సింగూరు ఒక గేటును ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు

వివరాలు 2లో..



# గుంటూరులో రెండు గంటల పాటు కుంభవృష్టి

- గుంటూరు నగరంలో రెండు గంటలపాటు కుండపోత వర్షం
- లోతట్టు ప్రాంతాలు జలమయం.. చెరువులను తలపించిన రోడ్లు
- శ్రీనగర్, బ్రాడీపేట్ సహా ప్రధాన కూడళ్లలో భారీగా ట్రాఫిక్ జామ్
- కంకరగుంట రోడ్ అండర్ బ్రిడ్జి కింద నిలిచిన వరద నీరు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక



గుంటూరు నగరాన్ని భారీ వర్షం ముంచెత్తింది. సుమారు రెండు గంటల పాటు ఏకధాటిగా కురిసిన కుండపోత వానకు నగరం అతలాకుతలమైంది. ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునగడంతో జనజీవనం స్తంభించిపోయింది. నగరవాసులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం కురిసిన కుంభవృష్టికి నగరంలోని డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా విఫలమైంది.

వివరాలు 2లో..

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక
సోమవారం | తెలంగాణ
15 సెప్టెంబర్ 2025
cknews@gmail.com
GENERAL NEWS
Follow: @cknews

# ప్రముఖ నటి ఊర్వశి రౌతేలాకు ఈడీ నోటీసులు

అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. తాజాగా ఈ కేసులో ప్రముఖ నటీమణులకు సమన్లు జారీ చేయడం కలకలం రేపుతోంది. తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ, నటి మిమీ చక్రవర్తితో పాటు బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలాకు ఈడీ నోటీసులు పంపింది. 1%ఇదీవ్% అనే అక్రమ బెట్టింగ్ యాప్‌తో సంబంధం ఉన్న ఆర్థిక లావాదేవీల ఆరోపణలపై వారిని విచారించనుంది.అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, సెప్టెంబర్ 15న ఢిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని మిమీ చక్రవర్తిని ఆదేశించారు. ఆ మరుసటి రోజు, అంటే సెప్టెంబర్ 16న, ఊర్వశి రౌతేలాను విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ కేసులో సినీ ప్రముఖులకు సమన్లు జారీ కావడం ఇదే మొదటిసారి కాదు. గతంలో పలువురు నటీనటులు, క్రీడాకారులను కూడా ఈడీ విచారించింది.ఇదే 1%ఇదీవ్% కేసుకు సంబంధించి మాజీ భారత క్రికెటర్లు శిఖర్ ధావన్, సురేశ్ రైనాలను కూడా ఈడీ ఇటీవల ప్రశ్నించింది. ఈ యాప్‌కు సంబంధించిన ప్రకటనలలో నటించడం, ప్రచార ఒప్పందాల గురించి వారి నుంచి వివరాలు సేకరించినట్లు తెలిసింది. సైప్రస్ కేంద్రంగా పనిచేసే 1%ఇదీవ్%, ప్రపంచంలోని అతిపెద్ద ఆన్‌లైన్ క్యాసినోలలో ఒకటిగా పేరుపొందింది. ఆర్థికపరమైన ఆరోపణల నేపథ్యంలో అమెరికా, బ్రిటన్, రష్యా, ఫ్రాన్స్ వంటి అనేక దేశాలు ఈ సంస్థ కార్యకలాపాలను నిషేధించాయి.గతేడాది దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మహాదేవ్ బెట్టింగ్ యాప్ కుంభకోణం తరహాలోనే ఈ కేసులోనూ పలువురు ప్రముఖుల ప్రమేయం ఉన్నట్లు ఈడీ అనుమానిస్తోంది. మహాదేవ్ యాప్ కేసులో కూడా రణ్‌బీర్ కపూర్, శ్రద్ధా కపూర్ వంటి పలువురు బాలీవుడ్ తారలను ఈడీ విచారించిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ కార్యకలాపాలను నియంత్రించేందుకు భారత ప్రభుత్వం ఇటీవలే పార్లమెంట్‌లో ఒక బిల్లును ఆమోదించింది. డబ్బుతో కూడిన అన్ని ఆన్‌లైన్ గేమ్‌లను నిషేధించడమే లక్ష్యంగా ఈ చట్టాన్ని తీసుకొచ్చింది.

# గుంటూరులో రెండు గంటల పాటు కుంభవృష్టి

మొదటి పేజీ తరువాయి

కాలువలు పొంగిపొర్లడంతో మురుగునీరు, వాననీరు రోడ్లపైకి చేరింది. దీంతో బ్రాడీపేట్, అరండల్ పేట్, శ్రీనగర్, బొంగరలాబీడు వంటి వాణిజ్య, నివాస ప్రాంతాల్లోని రోడ్లు చెరువులను తలపించాయి. అనేక చోట్ల వాహనాలు మోకాళ్ల లోతు నీటిలో చిక్కుకుపోయాయి. ముఖ్యంగా కంకరగుంట రోడ్ అండర్ బ్రిడ్జి కింద భారీగా వరద నీరు నిలిచిపోవడంతో ఆ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

ప్రధాన కూడళ్లలో వరద నీటి కారణంగా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గంటల తరబడి వాహనాలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లేవారు, ఇతర పనులపై బయటకు వచ్చినవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.పరిస్థితిని చక్కదిద్దేందుకు అధికారులు రంగంలోకి దిగారు. నీటిని తొలగించేందుకు చర్యలు చేపడుతున్నారు. రానున్న గంటల్లో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అనవసరంగా బయటకు రావద్దని హెచ్చరికలు జారీ చేశారు.

## 'జూబ్లీహిల్స్'లో గెలిచి తీరాలి

**అంకెలు సహా ప్రచారం చేయాలి: మహేశ్‌కుమార్‌గౌడ్**

కార్పొరేషన్ల ఛైర్మన్లు పాల్గొన్నారు. పార్టీ వర్గాలు తెలిపిన సమాచారం ప్రకారం... ప్రతి డివిజన్‌కు రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్ల ఛైర్మన్‌లను, నియోజకవర్గానికి ముగ్గురు మంత్రులు పొన్నం, తుమ్మల, వివేక్‌లను ఇన్‌ఛార్జులుగా నియమించామని సీఎం తెలిపారు. వీరంతా సమన్వయంతో... నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటించిన ఇన్‌ఛార్జులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రచారంలో ఏమైనా లోపాలుంటే మార్పులు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

**కాంగ్రెస్ గెలుపుతోనే అభివృద్ధి**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారీగా ప్రచార ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసాను వారికి కల్పించాలని మంత్రులకు చెప్పారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయంతోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని సీఎం అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక విషయం అధిష్ఠానం చూసుకుంటుందని, ఈలోగా ప్రచారంపై అందరూ దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. 'పార్టీ విజయం కోసం పనిచేయాల్సిన గురుతర బాధ్యత మీపై ఉంది. మీ పనితీరు, క్షేత్రస్థాయి పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటాను. గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలి' అని రేవంత్‌రెడ్డి చెప్పారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారం చేపట్టిన తరువాత ప్రజల కోసం పెద్దఎత్తున చేపట్టిన పనుల గురించి అంకెలు సహా ప్రచారం చేయాలని చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన ముఖ్య నేతలంతా నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని సూచించారు. ఈ ఎన్నికలో గెలుపుతో నగరంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం కలుగుతుందని ఆయన వివరించారు. ఉప ఎన్నికకు బాధ్యులుగా నియమితులైన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, వివేక్‌లు కూడా ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై సూచనలిచ్చారు.ఞ

## సింగూరు, మంజీరాకు భారీగా వరద .. మంజీరా ఏడు గేట్లు, సింగూరు ఒక గేటు ఓపెన్

- మొదటి పేజి తరువాయి

. ఈ రెండు ప్రాజెక్టుల దిగువ ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

ముఖ్యంగా మంజీరా నది పరివాహక ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని పశువులు, గొర్ల కాపరులు, చేపల వేటకు పోయే వారు నదిలోనికి వెళ్లవద్దన్నారు. మంజీరాలోకి ఇన్‌ఫ్లో 9,676 క్యూసెక్కులు ఉండగా, ఔట్‌ఫ్లో 15,679 క్యూసెక్కులుగా కొనసాగుతోంది. సింగూరు ఇన్‌ఫ్లో 12,603 క్యూసెక్కులు కాగా,

ఔట్‌ఫ్లో 9,675 క్యూసెక్కులుగా ఉందని అధికారులు తెలిపారు. మంజీరా ఫుల్‌ట్యాంక్ లెవెల్ 1,500 టీఎంసీలుగా కాగా ప్రస్తుతం 1206 టీఎంసీలు ఉంది. సింగూరు ఫుల్‌ట్యాంక్ లెవెల్ 29.917 టీఎంసీలకు ప్రస్తుతం 17.593 టీఎంసీల నీరు ఉంది.

# ఐదేళ్లుగా విమోచన దినోత్సవాన్ని కేంద్రమే నిర్వహిస్తోంది

- మొదటి పేజి తరువాయి

ఈ ప్రదర్శనను లాంఛనంగా ప్రారంభించారు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడానికి దారితీసిన చారిత్రక పోరాట ఘట్టాలను, నాటి ప్రజల త్యాగాలను కళ్లకు కట్టేలా ఈ ఫొటో ప్రదర్శనను తీర్చిదిద్దారు.

ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా కేంద్ర ప్రభుత్వమే హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తోందని గుర్తుచేశారు. ఆనాటి పోరాట యోధుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. "నిజాం పాలనలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు, వారి ధైర్యసాహసాలు, విమోచన పోరాటాల వెనుక ఉన్న చారిత్రక సత్యాలను నేటి యువతరానికి తెలియజేయాలన్నదే ఈ ప్రదర్శన ముఖ్య ఉద్దేశం" అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రదర్శన ద్వారా నాటి ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.సెప్టెంబర్ 17న కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధాన ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరుకానున్నారు. ఆయనతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, మహారాష్ట్రకు చెందిన మంత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న ఏర్పాట్లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎ. రామచందర్ రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తదితర నేతలు పరిశీలించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రదర్శనను తిలకించి, పోరాట యోధుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాల ద్వారా హైదరాబాద్ విమోచన చరిత్రను ప్రజల ముందుంచి, యువతలో దేశభక్తిని పెంపొందించడమే లక్ష్యమని నేతలు పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో వర్షం బీభత్సం

నీటితో నిండిపోయాయి. స్టీల్ బ్రిడ్జి పైనుంచి.. కాలనీ, బస్తీల నుంచి భారీ వరద చేరి మెయిన్?రోడ్డును ముంచెత్తింది. దీంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోయింది. అశోక్ నగర్ నుంచి దోమల్‌గూడ వెళ్లే మార్గం పూర్తిగా వరదతో నిండిపోయింది. దోమలగూడలోని పలు అపార్ట్?మెంట్లలోకి వర్షపు నీరు వచ్చి చేరింది. ముషీరాబాద్ వినోభానగర్ కు చెందిన 23 ఏండ్ల దినేశ్ (సన్నీ) ఇంటి సమీపంలోని నాలాలో కొట్టుకుపోయాడు. భారీ వర్షానికి. గాంధీ దవాఖాన వెనుకవైపు నుంచి ముషీరాబాద్ బస్తీల్లోకి వచ్చే నాలాలు పొంగిపొర్లాయి. వరద నీటిని అంచనా వేయలేక ముషీరాబాద్ వినోభానగర్ వద్ద నాలాను బైక్‌పై దాటడానికి ప్రయత్నించిన దినేశ్?టూ వీలర్‌తో సహా కొట్టుకుపోయాడు. సన్నీ ప్రైవేట్ జాబ్?చేస్తుంటాడు. ఇతడికి భార్య, కొడుకు ఉన్నారు. పోలీసులు, జీహెచ్‌ఎంసీ సిబ్బంది, హైడ్రా బృందాలు సంఘటనా స్థలానికి చేరుకొని, నాలాలో కొట్టుకుపోయిన యువకుడి కోసం గాలింపు చేపట్టారు.

రాష్ట్రంలో ఐదు రోజులు వర్షాలు

**ఉత్తర తెలంగాణకు ఎల్లో అలర్ట్ జారీ**

పశ్చిమ మధ్య బంగాళాఖాతం దాని సమీపంలోని వాయవ్య బంగాళాఖాతం ప్రాంతంలో అల్పపీడనం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మరో ఐదు రోజుల పాటు రాష్ట్రంలో వర్షాలు కురవనున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉత్తర తెలంగాణకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. సోమవారం అదిలాబాద్, నిజామాబాద్, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి,మహబూబ్ నగర్, నారాయణ పేట జిల్లాల్లో వర్షాలు

కురుస్తాయని తెలిపింది. ఆదివారం ములుగు జిల్లా వెంకటాపురంలో 8.1 సెంటీమీటర్లు, కొత్తగూడెం జిల్లా మణుగూరులో 7.7, ఖమ్మం జిల్లా కల్లూరులో 6.9, ములుగు జిల్లా కన్నాయిగూడెంలో 6.3, కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డి పల్లిలో 6.3, ములుగు జిల్లా ఏటూరు నాగరంలో 6, నల్గొండ జిల్లా గుడిపల్లిలో 5.7 సెంటీమీటర్ల వర్షం కురిసినట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని తెలిపింది. అన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మరోవైపు, ఆదివారం హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. ముషీరాబాద్, అబుల్లాపూర్ మేట్‌లో రికార్డు స్థాయి వర్షాలు కురవడంతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి.

# వాహనాల వరద

మొదటి పేజీ తరువాయి

1.73 కోట్లు ఉండగా ఆగస్టు 31 నాటికి ఆ సంఖ్య కోటి 77 లక్షలు దాటింది. సుప్రీంకోర్టు నియమించిన రోడ్డు భద్రత కమిటీ ఇటీవల రాష్ట్రానికి వచ్చిన సందర్భంగా వాహనాల లెక్కల్ని రాష్ట్ర రవాణా శాఖ వెల్లడించింది.

**ప్రతి నెలా కొత్తగా రోడ్డెక్కేవి 77,500**

ప్రతి సంవత్సరం సగటున 9.3 లక్షల కొత్త వాహనాలు రోడ్డెక్కుతున్నాయి. నెలకు సుమారు 77,500 వాహనాలు వస్తున్నాయి. సరకుల్ని రవాణా చేసే గూడ్సు బండ్ల సంఖ్య కూడా భారీగానే పెరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా 6.56 లక్షల వాహనాలు ఉండగా సింహభాగం హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో ఉన్నాయి. మోటారు సైకిళ్లలో హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి తర్వాత కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలు ఉన్నాయి.

**ఆదాయం కూడా భారీగానే**

వాహనాల సంఖ్య పెరుగుతుండటంతో రవాణా శాఖకు ఆదాయం కూడా భారీగానే వస్తోంది. ప్రధానంగా వ్యక్తిగత వాహనాల నుంచి లైఫ్‌ట్యాక్స్ రూపంలో, రవాణా వాహనాల ద్వారా త్రైమాసిక పన్నుల రూపంలో వస్తోంది. 2023-24లో రూ.6,990.29 కోట్ల ఆదాయం రవాణాశాఖకు

లభించింది. 2014-15లో వచ్చిన 1,854.48 కోట్లతో పోలిస్తే ఈ మొత్తం రూ.ఐదువేల కోట్ల కన్నా ఎక్కువే. ఆదాయవృద్ధి మాత్రం 2023-24లో 9.38 శాతమే. 2022-23లో ఏకంగా 60.92 శాతం, 2021-22లో 23 శాతం ఆదాయవృద్ధి నమోదైంది.

# నేను శివ భక్తుడిని, విమర్శల విషాన్ని దిగమింగుతా మోదీ

అస్సాం: ఈ శాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ అసోంలో రెండో రోజుల పాటు పర్యటించారు. రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ తన పై అలాగే తన తల్లి పై చేస్తున్న ప్రచారం పై కీలక వ్యాఖ్యలు చేశారు. తన పై విమర్శలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉంటుందని అన్నారు. తాను శివ భక్తుడను అని విమర్శల విషాన్ని దిగ మింగుతానని తెలిపారు. భారత రత్న అవార్డు గ్రహీత భూపేన్ హజారికాను కాంగ్రెస్ పార్టీ అవమానించిందని అన్నారు. అలాగే 1962 లో చైనా చొరబాటు సమయంలో నెహ్రూ సర్కార్ అనేక తడబాట్లు చేసిందని వాటి వల్ల అసోం ప్రజలు ఇప్పటికీ ఇబ్బందులు అనుభవిస్తున్నారని తెలిపారు. తనను ఎవరైనా దూషించినా తాను శివుడిలా విషాన్ని దిగమింగుతాను అని, కానీ ఈశాన్య ప్రజలు ఆరాధించే వ్యక్తిని అవమానిస్తే మాత్రం సహించేది లేదని ఆయన భావోద్వేగం వ్యక్తం చేశారు. ప్రపంచం లోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్ తొలి ప్లేస్ లో ఉందని ప్రధాని మోదీ తెలిపారు. అందుకోసం తమ ప్రభుత్వం అనేక సంస్కరణలు అమలు చేస్తోందని అన్నారు. అంతకు ముందు, మంగళ్‌దోయ్ లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పలు కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. కొత్త మెడికల్ కాలేజీ, ఆసుపత్రి, జీఎన్ ఎం స్కూల్ తో పాటుగా బీఎస్సీ నర్సింగ్ కాలేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వీటితో పాటు గువాహటిలో ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు ఉద్దేశించిన రింగ్ రోడ్డు ప్రాజెక్టు, బ్రహ్మపుత్ర నది పై నిర్మించనున్న కురువ- నారెంగి 2.9 కిలో మీటర్ల వంతెన పనులనూ ప్రారంభించారు. మరోవైపు తాజాగా ప్రధాని మోదీ తల్లి ఏఐ వీడియో పై దిల్లీ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ఐటీ సెల్ విభాగం పై కేసులు నమోదు చేశారు. ఈ మేరకు దిల్లీ లోని నార్త్ అవెన్యూ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బీజేపీ దిల్లీ ఎలక్షన్ సెల్ కన్వీనర్ సంకేత్ గుప్తా ఫిర్యాదు మేరకు దిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్ లో కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ఐటీ సెల్ విభాగంను ప్రధాన నిందితులుగా చేర్చారు.

# ప్రాణాల కంటే ఆటలు ముఖ్యమా?

మొదటి పేజీ తరువాయి

కేంద్రం తీరు పైన మండిపడ్డారు.ఆసియా కప్ లో భారత్ – పాక్ మ్యాచ్ పైన రాజకీయంగా విమర్శలు మొదలయ్యాయి. ఇప్పటికే పలువురు పాక్ తో భారత్ మ్యాచ్ ఆడటాన్ని తప్పు బడుతూ ప్రకటనలు వస్తున్నాయి. బీసీసీ ఈ మ్యాచ్ నుంచి దూరంగా ఉంటోంది. కాగా, మ్యాచ్ పై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. పహాల్గామ్ దాడిలో అమాయకులను చంపిన వారికి మద్దతుగా నిలిచిన దేశంతో ఆటలేంటి అని ప్రశ్నించారు. దాదాపు ఇరవై ఆరు మంది అమాయకుల ప్రాణాలు పోయాయని, ఆ ప్రాణాల కంటే ఒక మ్యాచ్ ద్వారా వచ్చే వేల కోట్ల రూపాయల ఆదాయం ముఖ్యమా? అని అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నించారు. పహాల్గామ్ దాడిలో భారత పౌరులను మతం అడిగి మరీ కాల్చి చంపిన పాకిస్థాన్ తో క్రికెట్ ఆడవద్దని చెప్పే శక్తి మీకు లేదా? అంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రాణాల కంటే ఆటలు ముఖ్యమా? అని అసదుద్దీన్ నిలదీశారు. అయితే ఈ మ్యాచ్ పై కాంగ్రెస్ సహా పలు విపక్ష పార్టీలు నిప్పులు చెరుగుతున్నాయి. ఉగ్రవాదులకు ఆశ్రయమిస్తూ భారత్ పై ఎగదోస్తున్న పాక్‌తో క్రికెట్ ఆడడమేంటని నాయకులు నిలదీస్తున్నారు. జమ్ము కశ్మీర్ లోని పర్యాటక ప్రాంతం పహల్గాంలో ఈ ఏడాది ఏప్రిల్ 22 న జరిగిన ఉగ్రవాద దాడిని ప్రస్తావిస్తున్నారు. నాటి దాడిలో ఎంతో మంది మహిళల సిందూరాన్ని చెరిపేసిన పాక్ తో ఇప్పుడు క్రికెట్ అవసరమా అని అనేక మంది నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ మ్యాచ్‌ను బహిష్కరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు కాంగ్రెస్, శివసేన(యూబీటీ), ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్)ల నాయకులు తీవ్ర విమర్శలు గుప్పించారు. దిల్లీ లోని ఆప్ కార్యాలయం వద్ద మాజీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ పాకిస్థాన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. నీరు-రక్తం కలిసి ప్రవహించవని సిందూ జలాల విషయం పై మీరే ఉద్ఘాటించారు. కానీ, ఇప్పుడు రక్తం-క్రికెట్ కలిసి ఆడుతాయా.. ఇదెలా అంటూ అని శివసేన(యూబీటీ) అధినేత, మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే ప్రధాని మోదీని నిలదీశారు.

# 200 రోజులు గడిచినా మృతదేహాలు వెలికితీయరా?

శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం కూలిన ఘటన జరిగి 200 రోజులు దాటినా ఆరుగురు కార్మికుల మృతదేహాలను వెలికితీయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ సర్కారు నేరపూరిత నిర్లక్ష్యం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఆయన ప్రభుత్వ తీరును తప్పుబట్టారు."అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం 200 రోజులు గడిచినా ఆరుగురు బాధితుల మృతదేహాలను కూడా వెలికితీయలేకపోయింది. వారి కుటుంబాలకు ఇంతవరకు ఎలాంటి నష్టపరిహారం అందించలేదు" అని కేటీఆర్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపైనా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. "కాళేశ్వరం ప్రాజెక్టులో చిన్న సమస్యలకే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందాన్ని పంపి హడావుడి చేసిన బీజేపీ.. ఎస్ఎల్‌బీసీ ఘటనపై ఎందుకు స్పందించడం లేదు? ఎందుకు ఎలాంటి దర్యాప్తు బృందాన్ని పంపలేదు? తెలంగాణలో కాంగ్రెస్ (ఛోటే భాయ్)ను బీజేపీ (బడే భాయ్) ఎందుకు కాపాడుతోంది? వీరి మధ్య ఉన్న ఈ అపవిత్ర బంధం ఏమిటి?" అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే బాధితులకు న్యాయం చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. "మేం అధికారంలోకి వచ్చిన రోజున ఆ ఆరు కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తాం. ఆరుగురు కార్మికులను సజీవ సమాధి చేసిన వారు తగిన మూల్యం చెల్లించుకునేలా చేస్తాం. కాంగ్రెస్ నాశనం చేసిన ప్రతిదానికీ సమాధానాలు రాబడతాం" అని స్పష్టం చేశారు.ఈ ఏడాది ఫిబ్రవరి 22న ఎస్ఎల్‌బీసీ సొరంగం పైకప్పులోని కొంత భాగం కూలిపోవడంతో 8 మంది కార్మికులు లోపల చిక్కుకుపోయిన విషయం తెలిసిందే.

ఈ ఘటన జరిగినప్పుడు టన్నెల్ బోరింగ్ మెషీన్ (టీబీఎం) సహాయంతో దాదాపు 50 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ప్రమాదం జరిగిన 14 కిలోమీటర్ల లోపల ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. గాలింపు చర్యల అనంతరం పంజాబ్‌కు చెందిన టీబీఎం ఆపరేటర్ గుర్ ప్రీత్ సింగ్ మృతదేహాన్ని మార్చి 9న, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్ట్ మేనేజర్ మనోజ్ కుమార్ మృతదేహాన్ని మార్చి 25న వెలికితీశారు. కాగా, శ్రీనివాస్ (ఉత్తర ప్రదేశ్), సన్నీ సింగ్ (జమ్మూ కాశ్మీర్) సహా జార?ండ్‌కు చెందిన సందీప్ సాహు, జెగ్తా జెస్, సంతోష్ సాహు, అనూజ్ సాహు మృతదేహాలు ఇంకా లభ్యం కాలేదు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఉద్యోగులు టీజీఈ హైట్స్ ప్రాజెక్టును విజయవంతం చేయండి



**టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు**

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం పోలేపల్లి లోని రాజీవ్ స్వగృహ సముదాయం నందు ప్రభుత్వ ఉద్యోగుల హౌస్ బిల్డింగ్ సొసైటీకి టెండర్ దక్కినందుకు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో ఏలూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా మంత్రి భట్టి విక్రమార్క మల్లు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు గార్ల సహకారంతో ప్రభుత్వ ఉద్యోగులకు అతి తక్కువ ధరలో గృహ సదుపాయం కల్పించాలని సదుద్దేశంతో ఈ ప్రాజెక్టును సాధించుకున్నామని కావున ఈ అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు మరియు పోలీస్ డిపార్ట్మెంట్ వారు హోంగార్డులు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. హైదరాబాదులో ఉన్న ఐ రైజ్ బిల్డింగ్స్ కు సరి సమానంగా ఈ ప్రాజెక్టును ఒక మోడల్ ప్రాజెక్టుగా రూపొందించి సంవత్సరంలోపే పూర్తి చేసి ఉద్యోగులకు అందుబాటులోకి తీసుకువస్తామని, గౌరవ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారి సహకారంతో గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి ద్వారా ఈ రాజీవ్ స్వగృహ సముదాయాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులైన ఉపాధ్యాయులు, పెన్షనర్స్ ,గెజిటెడ్, నాన్ గెజిటెడ్, పంచాయతీరాజ్, రెవిన్యూ, శాఖలతో పాటు పోలీస్ శాఖ వారు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని దానితోపాటు సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగులైన ఎల్ఐసి, బ్యాంకింగ్, సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్, కె.టి.పి.ఎస్, జెన్కో, ఎఫ్.సి.ఐ కి చెందిన అన్ని రంగాల ఉద్యోగులు

ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక ఒరవడి కలిగిన ఖమ్మం జిల్లాలో ఉద్యోగ కమ్యూనిటీ అంతా ఒకే ప్రాంతంలో ఉండే విధంగా ఈ ప్రాజెక్టును రూపొందించి ఆదర్శవంతంగా ఉండేలా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యోగులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎస్బీఐ రిలేషన్ షిప్ మేనేజర్ రవీంద్ర మాట్లాడుతూ ఎస్బీఐ బ్యాంకు లోన్ ఎలిజిబిలిటీ ఉన్నా వారందరికీ లోన్ ఇస్తామని,హౌసింగ్ లోన్ కు సంబంధించి సందేహాలు కి వివరణా ఇచ్చారు .ఈ రోజు 26 మంది ఎన్రోల్ చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదేన శ్రీనివాస్ , టీజీఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ సెక్రటరీ విజయ్ కుమార్, శేష్ ప్రసాద్, రాంబాబు, పుష్ప రాజ్, మాధవరావు,వేల్పుల శ్రీను,వెంకటేశ్వర్లు, టిఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జెడ్, ఎస్ .జైపాల్ విజయకుమార్,ఎర్ర రమేష్, తాళ్లూరి శ్రీకాంత్,పెద్దినేని రాధాకృష్ణ, %ూ=ఖ% జిల్లా మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# పేద కుటుంబాలకు ఆర్థిక అండ.... పీఎస్ఆర్ ట్రస్ట్ తోడ్పాటు



సికె న్యూస్ ప్రతినిధి తిరుమలాయపాలెం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తిరుమలాయపాలెం మండల పరిధిలో ఆగస్టు 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 10వ తేదీ వరకు మరణించిన కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున ఆదివారం ఆర్థిక సాయం అందజేసింది. తిరుమలాయపాలెం, పిండిప్రోలు, తెట్టెలపాడు, కేశవాపురం, అజ్మీర్ తండా, హైదర్ సాయిపేట, జోగులపాడు, చంద్రు తండా, పాతర్లపాడు, దమ్మాయిగూడెం, ఏలూవారిగూడెం, బీరోలు, బచ్చోడు, బచ్చోడు తండా, జూపేడ, సోలీపురం, కాకరవాయి, సుద్దవాగు తండా, రఘునాధపాలెం, హస్నాబాద్, సుబ్లేడు, ఇస్లావత్ తండా, మహ్మదాపురం, మేడిదపల్లి, తాళ్లచెర్వు, ఎర్రగడ్డ, కొక్కిరేణి గ్రామాల్లోని 70 కుటుంబాలకు ఈ సాయం అందజేయబడింది. కష్టకాలంలో పేదలకు అండగా నిలిచే ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో వెంకటేశ్వర కాలనీ చౌరస్తాలో భాగ్యలక్ష్మి కూరగాయల షాపు ప్రారంభం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు 14. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర నగర్ కాలనీ చౌరస్తాలో నూతనంగా భాగ్యలక్ష్మి కూరగాయల షాపు ప్రారంభించినారు.

షాపు ఓనర్ చారి మాట్లాడుతూ మా షాపులో ఫ్రెష్ గా అన్ని రకాల కూరగాయలు పండ్లు పాలు పెరుగు హోల్సేల్ ధరకు అమ్మబడునని శుభకార్యములకు ఆర్డర్ పై సప్లై చేయబడునని కస్టమర్లు సంప్రదించగలరని మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో షాపు ఓనర్ కుటుంబ సభ్యులు మొగిలిపాక గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ తో తెలంగాణ రాష్ట్రంలో మాలలకు తీరని అన్యాయం.

**అల్లాడి పాల్ రాజ్.**



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 14,ఆదివారం స్థానిక అయ్యప్ప కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ..

తెలంగాణాలో జి ఓ 99 తో ఎస్సీలలోని 58 కులాల కు పూర్తిగా అన్యాయం జరుగుతుంది.. సుప్రీంకోర్టు గైడెన్స్ ను అసలు పాటించకుండా... ఎస్సీల కోసం అధ్యయనం చేయడానికి వేసిన జస్టిస్ షమీమ్ అక్తర్ రిపోర్టును. అసెంబ్లీలో అందరు సభ్యులకు ఇవ్వకుండా.. ఏకపక్షంగా వర్గీకరణ పేరుతో ఎస్సీ ల లోని మాల కులాలతో పాటు 58 కులాలలోని విద్యార్థులకు ఉద్యోగులకు. ఉద్యోగాలలో ప్రమోషన్ రాకుండా.. విద్యార్థులలో ఉన్నత చదువుల కోసం అడ్మిషన్లు రాకుండా.. ఈ డబ్ల్యూ ఎస్ వర్గాల కంటే కూడా రోస్టర్ విధానంలో ఎస్సీలలోని 58 కులాలకు పూర్తిగా అన్యాయం చేసినారని ఇది తెలంగాణలోని 40 లక్షల మంది మాల సమాజానికి విద్యా ఉద్యోగాలు రాకుండా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందనే భావన తెలంగాణ మాల సమాజం అభిప్రాయపడుతున్నదని . వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించుకొని మంత్రివర్గ ఉప సంఘం తో, మాల ప్రజా ప్రతినిధులతో చర్చించి ఎస్సీలలో 58 కులాలకు న్యాయం చేయాలని ఆయన ముఖ్య మంత్రి కి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో శాంతిరాజు, చీకటి దసింబాబు, దేగల శివ, బర్ల రామకృష్ణ, నానిబాబు, రాజు, సామ్యూల్, కొండ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# డా. బి.ఆర్. అంబేద్కర్ సేవా సమితి ఇంటర్నేషనల్ జిల్లా అధ్యక్షుడిగా కత్తి బాలకృష్ణ నియామకం.

- ప్రజా నాయకుడిగా ఎదుగుతున్న బాలకృష్ణ.
- సేవా తపనతో ముందడుగు.
- తెలంగాణ ఉద్యమంలో పాటలతో, మాటలతో ప్రజల్లో చైతన్యం రగిలించిన వ్యక్తిత్వం.
- కష్టపడే తత్వం అంబేద్కర్ ఆలోచన తన లక్ష్యం.
- మహనీయుల త్యాగాల బాట ఆయన జీవిత నడక.
- ప్రముఖ అంబేద్కర్ వాదిగా గుర్తింపు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 14,డా. బి.ఆర్. అంబేద్కర్ సేవా సమితి ఇంటర్నేషనల్ ( ఓమన్) వ్యవస్థాపక అధ్యక్షులు గాలి గాని రాజు అంజలి రెడ్డి చేతుల మీదుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా కత్తి బాలకృష్ణ నియమితులైనట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ నియామకం ద్వారా జిల్లాలో సమానత్వం, సామాజిక న్యాయం బాట మరింత బలపడుతుందని సమితి నాయకులు ఆనందం వ్యక్త%శీ% చేశారు.చిన్న వయసులోనే అంబేద్కర్ ఆలోచన విధానాన్ని తాను అవలంబించు కొని సేవా మార్గంలో అడుగుపెట్టిన బాలకృష్ణ, సేవే ధర్మం సేవే లక్ష్యం అన్న తత్వంతో ముందుకు సాగారూ బాబా సాహెబ్ చూపిన బాట బోధించు సమీకరించు పోరాడు సమన్యాయం సామాజిక న్యాయం ఆర్థిక స్వతంత్రం అనే అంశాలపై తన జీవిత శైలిలో సమాజ మార్పుకై తన ముద్ర ప్రశంసించదగినది. మహనీయుల జయంతి వర్ధంతి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించి ప్రజల మన్నలు పొందిన మహోన్నత ఉద్యమ కిరణం. బాబాసాహెబ్ అంబేద్కర్ నడిపిన మూక్ నాయక్ పత్రిక ద్వారా ప్రభావితుడై జర్నలిజం పై మక్కువ పెంచుకొని అంజలి దినపత్రికలో పనిచేసే మన ప్రగతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాపర్ గా ఎన్నో సామాజిక విషయాలపై తన కలం గళం ద్వారా వార్తలను ప్రచురించి సమాజ మార్పుకై అడుగులు వేసి జె. యం. యు, జిల్లా ఉపాధ్యక్షుడిగా మరియు ఎమ్మార్పీఎస్ వంటి సంఘాల్లో చురుకైన పాత్ర పోషించి, అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజా నాయకుడిగా నిలిచారు. దళిత సామాజిక ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిది. తన పాటలతో ఉద్యమకారుల గుండెల్లో అగ్ని రగిలించి మాటలతో ప్రజల్లో చైతన్యం నింపి బాబాసాహెబ్ నమ్మిన సిద్ధాంతం లో సాధనలో శక్తిగా నిలిచారు. ఎన్నో సామాజిక చైతన్య కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు ఉద్యమం వరకే కాకుండా విద్యార్థులకు సహాయం పేదల కోసం ఆహార పంపిణీ గ్రామీణ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఏజెన్సీ హక్కుల కోసం దళిత సామాజిక ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుంటాడు. సమాజంలో అణగారిన వర్గాలకు అండగా నిలిచి వారి సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేస్తాడు ఈ నియామకం పట్ల రాష్ట్ర జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు కత్తి బాలకృష్ణ అంబేద్కర్ ఆలోచనను ప్రతి ఇంటికి తీసుకు వెళ్లగల శక్తివంతమైన నాయకుడని ఆయనను కొనియాడారు సమితి కార్యకలాపాలలో జిల్లాలో కొత్త చరిత్ర సృష్టిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో గంగ స్వామి వివిధ రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# చేగుంట పట్టణ కేంద్రం లో మిలాద్-ఉన్-నబీ శాంతియుత ర్యాలీ



సెప్టెంబర్ 14, ( సీ కే న్యూస్) చేగుంట:చేగుంట మండల కేంద్రంలో మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ఆదివారం మిలాద్-ఉన్-నబీ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. జామే మస్జిద్ నుండి చేగుంట బస్సు స్టాండ్ , హై స్కూల్ , వివిధ వీధుల నుండి ఆఖ కి అమద్ మర్హబా నినాదాలు పలుకుతూ తిరిగి జామ మస్జిద్ వద్దకు చేరుకుంది.ఈ సందర్భంగా జామే మస్జిద్ మౌలానా మొహమ్మద్ అన్వర్ ఉల్ హాక్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త 1500 ఇయర్స్ జన్మదినని పురస్కరించుకొని ప్రవక్త చెప్పిన ఖురాన్ వ్యాఖ్యలను మతసామరస్యంతో అందరూ అనుసరించాలని పేర్కొన్నారు. ఐదు పూటల నమాజ్ పాటించాలని కోరారు. శాంతియుత వాతావరణంలో ప్రజలు సహనం శాంతి ప్రేమ విధానాలు అనుసరించి భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులు కావాలని కోరారు. అనంతరం ర్యాలీ నిర్వాహణ కొరకు సహకరించిన పోలీసులకు , మునిసిపల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఈ ర్యాలీలో సదర్ షకీల్ , రహీముద్దీన్ , ఇమామ్ అన్వర్ సాబ్, జలీల్, ఆరిఫ్, హనీప్, అలీ,యువకులు, చిన్నారులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# బూసి లక్ష్మమ్మ కుటుంబానికి వైఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత బి ఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఎర్ర సోమిరెడ్డి సహకారంతో ఆర్థిక సహాయం



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూర్ (మండలం)బీ

లింగరాజుపల్లి (గ్రామం)లో ఇటీవల అకాల మరణం చెందిన. భూషి లక్ష్మమ్మ గారి కుటుంబాన్ని బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి,

వై.ఎస్.ఆర్ ఫౌండేషన్ అధినేత, బి.ఆర్.ఎస్ పార్టీ మండల నాయకులు (ఎర్ర సోమిరెడ్డి) సహకారంతో... వారి కుటుంబానికి. (10000/-) పదివేల రూపాయల, ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మెట్టు జితేందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ ఎడ్ల రఘుపతి రెడ్డి, ఎర్ర గోవర్ధన్ రెడ్డి, ఆలేరు యూత్ ప్రధాన కార్యదర్శి ఎర్ర నవీన్ రెడ్డి, మండల సంస్కృతి విభాగం ఉపాధ్యక్షులు బూషి నర్సింగరావులు, భూషి కాశి, భూషి చంద్రయ్య, దుర్గం మల్లేష్, భూషి నగేష్, ఇంజమూరి నాగరాజు, భూషి నరేష్, భూషి మహేష్, భూశి శివ, కార్యకర్తలు ,తదితరులు, పాల్గొనడం జరిగింది.

# పేరుకే సీసీ రోడ్డు, కొద్దిపాటి వర్షానికి బురద మాయం



- సీసీ రోడ్డు ఉన్నలెన్నట్లే
- వర్షపు నీటిలో దోమలమాయం
- దోమలు కుడితే మా పరిస్థితి ఏంటో అంటున్న గ్రామస్తులు
- నిబంధన పాటించకుండా ఇష్టానుసారంగా వేసిన సిసి రోడ్లు

సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య :చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో రాచకొండ అంజయ్య మరియు గుదిది వేంకటేశ్వర్లు బజారు కు సిసి రోడ్డు వెయ్యటం జరిగింది... గతంలో నిబంధనలు పాటించకుండా సిసి రోడ్ వేయటం కారణంగా రోడ్డుపైనే నీళ్లు నిలిచి ఉంటున్నాయి.. కొద్దిపాటి వర్షానికి బురదమయం అవుతున్నాయి.. వారం పైగా నీళ్లు నిలిచి ఉండటం వలన దోమల చేరుతున్నాయి.. దానివల్ల దోమలు ఈగలు పురుగులు దుర్వాసన వస్తుంది .. సీసీ రోడ్డుపై నీళ్ళు ఉండటం వల్లన ప్రజలు నడవడానికిన ఇబ్బందిగా వుంటుంది ..ఆ నీళ్లు బయటకు వెళ్ళేటట్టు మార్గం చూపగలరని అధికారులు పార్టీ నాయకులను తక్షణం వాటర్ బయటికి వెళ్లే మార్గం చూపించగలరని గ్రామస్తులు కోరుతున్నారు...

# పేకాట స్థావరం పై దాడి 08 మంది పై కేసు :-

సెప్టెంబర్ 14 సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.ఈ రోజు సాయంత్రం %ఖుఅస్త్రఆ% శివారు లో సచిన్ స్వామి పత్తి చేనులో ఉన్న రేకుల షెడ్డు ముందు పేకాట ఆడుతున్నారు అని నమ్మదగిన సమచారం రావడం తో వెంటనే%జ× ,ూ×%,సిబ్బంది %=ఖుయ ఎబఖుతీ,ూఫ్ప్రఅంప్త%, సాయికిరణ్ కలిసి రైడ్ చేయగా 07 మంది పేకాట ఆడుతుండగా వారిని పట్టుకోవడం జరిగింది మరియు పేకాట ఆడిస్తున్న సచిన్ స్వామి తో కలిపి 08 మంది పై మరియు వారి వద్ద మొత్తం 47,820/- రూపాయలు సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది. తర్వాత వారిని కోర్టు లో ప్రవేశ పెట్టడం జరుగుతోంది. మండలంలో ఎవరైనా పేకాట ఆడితే పోలీసు వారికి 8712656760,8712656734 నంబర్ల కు సమాచారం ఇవ్వండి వారి వివరాలు గోప్యంగా ఉంచబడును.



## క్షత్రియ సేవా సంఘం బుద్ధాం ఆధ్వర్యంలో వార్షిక సర్వసభ్య సమావేశం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 14,**క్షత్రియ సేవా సంఘం బుద్ధాం వార్షిక సర్వసభ్య సమావేశం భద్రాచలం పట్టణం లోని శ్రీ రామ భద్ర నిలయం లో జరిగింది. ఈ సమావేశం క్షత్రియ సేవ సంఘం బుద్ధం అధ్యక్ష కార్యదర్శులు మంతెన సత్య నారాయణ రాజు, కోనాధ రాజు సోమరాజు అధ్యక్షతన నిర్వహించ బడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అడ్వైజరీ కమిటీ ఉపాధ్యక్షులు ఉప్పలపాటి కాశీ విశ్వనాథరాజు ప్రొఫెసర్ జివిఎన్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ 19 వ సంవత్సరంలో స్థాపింపబడిన క్షత్రియ సేవా సంఘం బుద్ధం ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా శ్రీశైలం భద్రాచలం వారణాసి షిర్డీ క్షేత్రంలో అనేక సత్రం నిర్మించి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే కలియుగ దైవం అయినటువంటి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి కొలువై ఉన్న తిరుపతిలో కూడా సత్రం దాతల సహకారంతో సత్రం నిర్మించబోతున్నట్లు తెలిపారు. క్షత్రియ సేవా సంఘం బుద్ధం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాబోవు కాలం లో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజలకు సేవ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి రాష్ట్రం నుంచి అధిక మొత్తంలో క్షత్రియుల హాజరయ్యారు.

## సర్పాల విడుదల కై ప్రాణధార ఆదివారం అడవి బాట.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 14,** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ఇళ్లల్లో పట్టిన ఐదు సర్పాలను ఆదివారం ప్రాణధార ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు జిమ్ సంతోష్ నిర్మానుష్య అడవి ప్రాంతంలో వదిలారు, వాటిలో నాలుగు నాగుపాము గా పిలువబడే విషపూరిత "నాజా నాజా" లు కాగా ఒకటి జర్రిపోతు గా పిలువబడే విషరహిత "రాట్ స్నేక్" ఉన్నట్టు సంతోష్ తెలిపారు. తన 15 సంవత్సరాల స్నేక్ రెస్క్యూ అనుభవంలో ఈ సంవత్సరం పట్టిన సర్పాలే అధికం అని రాత్రి పగలు ఎండ వాన అని తేడా ఉండదని సంతోష్ వివరించారు. రైతు నేస్తాలైన సర్పాలకు అదేవిధంగా జనాలకు మేలు చేయడమే తమ ఉద్దేశమని అన్నారు. ఈ సందర్భంగా సంతోష్ తో పాటు శ్రీకాంత్ బబ్లూ పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటం ప్రజాఉద్యమాలకు స్ఫూర్తి.

- సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో మహోన్నతమైన ప్రజా పోరాటం.
- విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 14,** కొత్తగూడెం : తెలంగాణ సాయుధ రైతాంగా పోరాటం ప్రజాఉద్యమాలకు స్ఫూర్తి అని, ఆ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని స్వతంత్ర భారత దేశంలో అనేక ప్రజా, కార్మిక పోరాటాలు జరిగాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణా సాయుధ రైతాంగా పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని 17వ వార్డు న్యూ గొల్లగూడెంలో జరిగిన సద్దస్సుకు అయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. జమీందారీ, దోపిడీ, అన్యాయాలపై పేద రైతులు, కూలీలు ఏకమై పోరాడిన ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటమని ఇలాంటి మహత్తర పోరాటాన్ని కేంద్రంలోని మోడీ సర్కార్ హైజాక్ చేసేప్రయత్నాలు చేస్తోందని, ఈ పోరాటంలో బీజీపీడి, ఆర్ఎస్ఎస్, భజరంగ్ వంట సంస్థల పాత్ర శూన్యమని అన్నారు. ప్రజా, కార్మిక హక్కులకోసం, సామాజిక న్యాయం కోసం నేడు జరుగుతున్న పోరాటాలకు తెలంగాణ సాయుధ పోరాటం మార్గదర్శకమని, నాటి సాయుధ పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ, భవిష్యత్ తరాలకు చైతన్యం కలిగించటం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల బాధ్యతని అన్నారు. ప్రపంచ చరిత్రలో నిలిచిపోయిన సాయుధ పోరాటాన్ని విలీన దినోత్సవంగా ఎందుకు జరపలేక పోతున్నారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పోరాట చరిత్రని పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని, అమరవీరుల స్మారక కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ, సాయుధ పోరాట నాయకుల పేర్లు చిరస్థాయిగా నిలిచేవిధంగా వివిధ ప్రభుత్వ పథకాలకు నామకరణం చేయాలని అయన డిమాండ్ చేశారు. సదస్సులో సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల రమేష్, మాజీ కౌన్సిలర్ కళ్యాణి, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, పురుషోత్తం, దుర్గ, అమన్, పుష్పలత, అస్మత్, ముక్త్యార్, మల్లయ్య, పి రమేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# దయా, ధర్మబద్ధమైన జీవితమే ఉన్నతం

- మిలాద్ ఉన్ నభీ ప్రదర్శన సందర్భంగా ఉపదేశించిన జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ ముస్లిం పెద్దలు
- ప్రదర్శనను ప్రశాంతంగా జరుగుటకు సహకరించిన పోలీస్ బృందానికి ముస్లిం పెద్దలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**ఎవరైతే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిన విధంగా ధయా, ధర్మబద్ధమైన జీవితాన్ని అనుసరిస్తారో వారే అత్యంత ఉత్తమమైన జీవితాన్ని చవిచూస్తారని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ పాషామియా తోపాటు ముస్లిం నిర్వాహక పెద్దలైన ఎం.డి.నూరుద్దీన్ షారుఖ్, కమాలీ హుసేన్, ఎం.డి. అహ్మద్ పాషా, ఎం.డి. మథీన్, ఎస్.సైయద్ మిలాద్ ఉన్ నభీ ర్యాలీ సందర్భంగా ఉపదేశించారు. సెప్టెంబర్-5 న మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించుకోవల్సిన మిలాద్ ఉన్ నభీ ర్యాలీని అనివార్య కారణాల వలన వాయిదా వేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఆరోజు వినాయ చవితి నిమజ్జన కార్యక్రమాలు ఉన్నందున మత సామరస్యాన్ని, శాంతి భద్రతలను పరిగణనలోకి, తిరిగి సెప్టెంబర్-14 న నిర్వహించుకోవాలని తీర్మానం చేసుకున్నట్లు నిర్వహకులు వెల్లడించారు. అందులో బాగంగానే మేడ్చల్, మల్కాజిగిరి, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గల పలు రహదారుల గుండా ఆదివారం రోజు సాగిన ర్యాలీలో



అల్లాహు అక్బర్ నామస్మరణతో మిలాద్ ఉన్ నబీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రదర్శనకు పలు బస్తీలకు చెందిన ముస్లిం పెద్దలు, యువకులు బారీగా తరలివచ్చారు. మహాప్రవక్త వారి పుట్టిన రోజు సందర్భంగా ధాన గుణాన్ని ప్రదర్శిస్తారో వారికి సల్లల్లాహు అలైహి వసల్లం కరుణ, కటాక్షం లబిస్తుందని అన్నారు. మిలాద్ షరీఫ్ ను గౌరవించడమంటే? ఇస్లాం ధర్మాన్ని పరిరక్షించుకోవడమేనని అన్నారు. ఇలాంటి భాధ్యత యుతమైన ధర్మాన్ని ఎవరయితే అనుసరిస్తారో వారికి స్వర్గ ప్రాప్తి లభిస్తుందని తెలియజేశారు. ర్యాలీ అనంతరం బాలాజీనగర్ అంబేద్కర్ బస్టాండ్ సెంటర్లో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. టి.కాలేషా, ఎం.డి.ముబషీర్ అలియాస్ అబ్బు, ఎండి అజీముద్దీన్, ఎండి జావీద్, సోహెల్, ఎండి రఫీక్, ఎండి ఫైజల్, ఎండి సాదిక్, ఎండి జలాల్, షేక్ ఇమ్రాన్, ఎండి షాకీర్, షేక్ ఖలీల్, యాకూబ్, ఎండి కాజా మొయినుద్దీన్, ఎండి హమీద్, అమీర్, తదితరులు ఈపై కార్యక్రమంలో పాల్గొన్నవారిలో ఉన్నారు. ఈపై కార్యక్రమం ప్రశాంతంగా జరుపుకోవడానికి సహకరించిన స్థానిక పోలీసు అధికారులకు, పోలీసులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ సుబేదారి బిఎ ఫైనల్ ఇయర్ సెకండ్ ఇయర్ విద్యార్థులందరూ కలిసి ఫస్ట్ ఇయర్ వల్లకు ఫ్రెషర్స్ 2025.

న్యూ రాయల్ కన్వెన్షన్ హాలు హనంకొండ లో ప్రోగ్రామును విజయవంతంగా చేసుకున్నారు.



**సి కె న్యూస్ సెప్టెంబర్ 14 ఆదివారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ బి ఏ ఫైనల్ ఇయర్, బి ఏ సెకండ్ ఇయర్ విద్యార్థులందరూ కలిసి బిఏ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ ఏర్పాటు చేసి అందరు విద్యార్థులు కలిసి ఆటపాటలతో ఆనంద ఉత్సవాలతో డ్యాన్సులు వేస్తూ ఒకరినొకరు అన్నదమ్ముల లాగా నడుచుకొని వారి భావాలను పాలుపంచుకొని ఆప్యాయత, అనురాగాన్ని పంచుకున్నారు. బిఏ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఇమ్మడి రాజ్ కమల్ మాట్లాడుతూ బి ఎ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు కాలేజీ జీవితం ఎంతో గొప్పది చదువు మనకు ముఖ్యమైన వజ్రాయుధమని సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, గురువులకు, మంచి పేరు తేవాలని చదువుకున్న మనము సంఘానికి సమాజానికి, నైతిక విలువలు కట్టుబడి ఉండి మనము ముందుకు వెళ్లాలి అని అన్నారు.

## పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "భారతి విజయం".



### కవి గాయక సమ్మేళనం

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 14,**బూర్గంపాడు మండలం, ఇరువెండి గ్రామంలో శ్రీ తాళ్లూరి పంచాక్షరయ్య స్వగృహంలో పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "భారతి విజయం" పేరుతో కవి గాయక సమ్మేళనం మరియు కవి మాల్యశ్రీకి ఆత్మీయ సత్కారం ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ శ్రీ తాళ్ళూరి పంచాక్షరయ్య మాట్లాడుతూ "తెలుగు భాషా, సాహిత్యాలు సుసంపన్నమైనవి. సుందరమైనవి.

ఇటువంటి మహోన్నతమైన జాతి సంపద అయిన భాషను సాహిత్యాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. పిల్లల్లో మానవీయ విలువలు సత్యం, ధర్మం, నీతి, న్యాయం నింపే సాహిత్యాన్ని కవులు రాయాలి. తల్లిదండ్రుల పట్ల, గురువుల పట్ల, ప్రేమ అభిమానాలు కలిగించే కవిత్వం కవులు రాయాలని పిలుపునిచ్చారు.

కవి మాల్యశ్రీ మన్య భారతం అనే మహా గ్రంథాన్ని రచించి భద్రాద్రి ఆ ప్రాంతానికి వన్నెతెచ్చారు అని కొనియాడారు.

ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ మాట్లాడుతూ "అమెరికాలో ఉన్న డాక్టర్ రాజా శ్రీకృష్ణ- డాక్టర్ గాయత్రి దంపతులు, తాళ్లూరి జయశేఖర్- నీలిమా దంపతులు, డాక్టర్ గొట్టిపాటి అనిత -ప్రవీణ్ దంపతులలి సహకారంతో ట్రస్ట్ కార్యక్రమాలు నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నామని" అన్నారు.

ఆనాడు శ్రీకృష్ణదేవరాయలు భువన విజయం పేరుతో అష్టదిగ్గజాలను పోషించారు. ఈనాడు అభినవ శ్రీకృష్ణ దేవరాయల బిరుదాంకితులు శ్రీ పంచాక్షరయ్య "భారతీ విజయం" పేరుతో అష్టదిక్కులలో ఉన్న కవులను పోషించటం శుభదాయకమని సభాధ్యక్షత వహించిన శతక కవి శ్రీ చిగురుమళ్ళ శ్రీనివాస్ అన్నారు.

కవి మాల్యశ్రీ తోటి పాటు 15 మంది కవి గాయకులకు ఘనంగా సత్కారాలు జరిగాయి.

బిక్కసాని శ్రీనివాస్, తిప్పన సిద్ధులు, దేశప్ప, ఎల్ఎంఎల్ సూర్యనారాయణ, సి వి కే రమణ, చింతూరి వెంకట్రావు వంటి ప్రముఖులతో పాటు కవులు చిట్టే లలిత, తాతోలు దుర్గాచారి, కివివిఎస్ మూర్తి, జీవ, తిరుమలరావు, కేసబోయిన ప్రసాద్, బాలాజీ రాజు,వాణి, దుర్గాప్రసాద్, పూర్ణిమ, దుర్గా కోమలి, కే నాగలక్ష్మిలి వంటి కవులు పాల్గొని కవితా గానం చేశారు.

## రోకటి సురేష్ కుటుంబ సభ్యులకు పరామర్శించిన బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 14,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ రోకటి సురేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించినారు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన వారి కుటుంబ సభ్యులు పరామర్శించిన వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు, రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ నాయకులు వనమా రాఘవేంద్ర వైరా నియోజకవర్గ నాయకులు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధి లాకావత్ గిరిబాబు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బత్తుల వీరయ్య, సుజాతనగర్ మండలం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ, జూలూరుపాడు మండలం నాయకులు రాంశెట్టి రాంబాబు, పాపిన్ని జనార్ధన్, సొసైటీ డైరెక్టర్ పాపిన్ని వెంకయ్య, మద్దిశెట్టి ప్రకాష్, గుమ్మడి వెంకటేశ్వర్లు, తాళ్లూరి వీరయ్య, తాళ్లూరి అచ్చయ్య, బాదావత్ లక్ష్మణ్, పోతిన్ని బాబు, నూతి శేషయ్య యువజన నాయకులు మరియు తదితరులు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## నేటి నుండి వాజేడు కళాశాలకు ఆర్టీసీ బస్సు సేవలు



**సి కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి :షేక్ రహీమ్ :** మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు గత మూడు నెలలుగా బస్సు సౌకర్యం లేక అనేక అగచాట్లు పడుతూ ఇంటర్ విద్యకు దూరం అవుతున్నారు, ఈ నేపథ్యంలో నిరుపేద గిరిజన విద్యార్థులు బస్సు సౌకర్యం లేక పడుతున్న ఇబ్బందుల గురించి కళాశాల ప్రిన్సిపాల్ కె.విజయకుమార్ పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు, చివరికి విషయాన్ని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి శ్రీకృష్ణ ఆదిత్య దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ దివాకర్ కు తగు సూచనలు అందించారు, దరిమిల ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.. వరంగల్ డిపో 1 డిఎం అర్పిత. స్పందించి వాజేడు మండల విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు..

సోమవారం నుండి పొద్దున 9గంటలకు పేరూరులో బయలుదేరే ఈ బస్సు వాజేడు మీదుగా ఏటూర్ నాగారం వెళు తుంది, తిరిగి సాయంత్రం నాలుగు గంటల తర్వాత వాజేడు నుండి పేరూరుకి ఈ బస్సు సౌకర్యం ఉంటుంది, మండలంలోని చంద్రుపట్ల, పేరూరు, ధర్మవరం, అయ్యవారిపేట, కోరకల్లు, చెరుకూరు, గొల్లగూడెం, గుమ్మడి దొడ్డి, గ్రామాలకు చెందిన విద్యార్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ విజయ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ం

## మధిర ప్రెస్ క్లబ్ కమిటీ నూతన ప్రమాణ స్వీకారం



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :**ఈరోజు మధిర పట్టణం నందు పివిఆర్ ఏసీ ఫంక్షన్ హాల్ నందు జరిగిన మధిర పట్టణ ప్రెస్ క్లబ్ కమిటీ నూతన ప్రమాణస్వీకార మహోత్సవానికి వారి ఆహ్వానం మేరకు హాజరై నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, గౌరవ అధ్యక్షులు పాగి బాలస్వామి, వినోద్, పల్లపోతు ప్రసాద్ రావు, మక్కెన నాగేశ్వరరావు గార్లను మరియు వారి నూతన కార్యవర్గాన్ని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు అందజేసిన రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, ఖమ్మం జిల్లా బిజెపి స్వచ్ఛభారత్ మధిర నియోజకవర్గ కన్వీనర్ కుంచం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు

## సయ్యద్ బేగ్ ని పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు



సికె న్యూస్ ప్రతినిధి:ఏన్కూర్ మండలం బీసీ కాలనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు షేక్ బాజీ తండ్రి గత 4 రోజుల క్రితం రెండు చేతులకి గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొంది నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న షేక్ సయ్యద్ బేగ్ ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పొన్నం హరికృష్ణ, మురళి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వినోద్ మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి కుటుంబం తెలంగాణా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మంలో 'ఇన్నోవేట్ ది ఇన్నర్ సెల్ఫ్' ఆధ్యాత్మిక సభాకార్యక్రమం



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:"మానవతా రక్షతి రక్షితా:" నినాదంతో, మానవతా సమాజ స్థాపనే లక్ష్యంగా ఆధ్యాత్మిక విశ్వ గురువు శ్రీ గురు విశ్వస్ఫూర్తి ఆశీస్సులతో, వారి భక్తులు "స్ఫూర్తి కుటుంబం - తెలంగాణ" ట్రస్ట్ ఏర్పాటు చేసి, పలు సామాజిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలోనే ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఖమ్మం పట్టణంలోని శ్రీ నగర్ కాలనీలోని ఎస్. ఆర్. కన్వెన్షన్ ఫంక్షన్ హాలులో, ' ఇన్నోవేట్ ది ఇన్నర్ సెల్ఫ్' పేరుతో సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా గవర్నమెంట్ ఐటిఐ కాలేజీ ప్రిన్సిపాల్ ఏ. శ్రీనివాస్ హాజరయ్యారు. సభనుద్దేషించి వారు మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులనీ, మానవతా విలువలు, మంచి అలవాట్లు బాల్యంలోనే చొప్పించాలని తెలియజేసారు. స్ఫూర్తి కుటుంబం–ట్రస్ట్ ద్వారా మానవత్వాన్ని ప్రచారించడం హర్షించదగ్గర విషయమని కొనియాడారు. శ్రీ గురు విశ్వస్ఫూర్తి వారు సుమారు నాలుగు పదుల గ్రంథాలు రచించారు. మనిషి, మానవ సమాజానికి సంబంధించి అన్ని విషయాలు, అలాగే ఆధ్యాత్మిక సంబందిత విషయాలు, సాధన విధానాలు ఎన్నో పొందుపరచారు. వారందించిన ఆ జ్ఞానభండాగారాన్ని, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సభా కార్యక్రమాల ద్వారా మానవజాతికి అందిస్తున్నారని శ్రీ తంబూరి దయాకర్ రెడ్డి తెలియజేసారు.
మనిషి, మనసు, జీవితం, కుటుంబం, సమాజం, నేటి బాలల పట్ల కుటుంబ సమాజ బాధ్యత, ప్రాక్టికల్ ఫిలాసఫీ, రిలీజియస్ హ్యూమానిటీ అనే అంశాలపై సభికులు ఉపన్యసించారు. మానవత్వం ఆచరణలో తీసుకురావాలని, ప్రతి మనిషి సాటి మనిషిని, మనిషిగ గుర్తుంచి, గౌరవించడం మానవత్వం అని, దాన్ని ఆచరణలో నిరూపించుకోవాలని, మానవత్వ సమాజ స్థాపన అనే మహా యజ్ఞం కొరకు అందరూ భాగస్వామ్యం కావాలని ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆళ్ళ రాజేష్ పిలుపునిచ్చారు. మనిషిలో పశుత్వం, క్రూరత్వంతో పెరిగి, మానవజాతి మనుగడకే ప్రమాదం పొంచి వున్న నేటి సమాజంలో, మనిషిలో మానవత్వం పెంపొందించాలనీ, సమాజంలో ఆత్మీయత స్థాపన జరగాలనేది శ్రీ గురు విశ్వస్ఫూర్తి ఆశయమని, డిప్యూటీ సివిల్ సర్జన్ డా. రామారావు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు కె. రాధాకృష్ణ, వి. విక్రమ్, ఎన్. సురేష్, జె. రవింద్రబాబు, రిటైర్డ్ స్కిన్ స్పెషలిస్ట్ డా. విమల, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ గోపాల్, జె. వెంకటేశ్వరరావు, జోనల్ ఇంచార్జి శ్రీ ఎన్. రవికుమార్ తదితరులు విచ్చేసి సభలో పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కలిసిన పొద్దుటూరు గ్రామ సీనియర్ నాయకులు పెంట్యాల పుల్లయ్య



సి.కే న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య :ఈ రోజు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పొద్దుటూరు గ్రామ సీనియర్ నాయకులు పెంట్యాల పుల్లయ్య మరియు ప్రొద్దుటూరు గ్రామ నాయకులు గుర్రం రమేష్ కలిసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగినది ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పెంట్యాల పుల్లయ్య కి ఎల్లవేళల మీకు అండగా ఉంటాము అని హామీ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై సీఎం రేవంత్ వ్యూహ సమీక్ష

సికె న్యూస్ ప్రతినిధి హైదరాబాద్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయాన్ని ఖాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలోని డివిజన్ల ఇంచార్జ్‌లతో ఆయన కీలక సమావేశం నిర్వహించారు.
సమావేశానికి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేంనరేందర్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డివిజన్ల ఇంచార్జ్‌లు హాజరయ్యారు.
ఉప ఎన్నికలో గెలుపు సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సవివరంగా చర్చ జరిగింది. ప్రతి డివిజన్‌కి ప్రత్యేక వ్యూహరచన చేపట్టాలని, ప్రజలతో నేరుగా మమేకమై ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి చేర్చాలని సీఎం సూచించారు. బూత్ స్థాయి కార్యకర్తలు చురుకుగా పని చేస్తే గెలుపు కాంగ్రెస్ ఖాయమని సీఎం నమ్మకం వ్యక్తం చేశారు.
"ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే మా బలమైన అస్త్రం. ఉప ఎన్నికలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం" అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



# లంబాడీ ల ఆత్మగౌరవ శాంతి ర్యాలీ





**నలుమూలల నుండి వేలాదిగా తరలి వచ్చిన లంబాడీ జనం.**

**లంబాడీ శాంతి ర్యాలీతో జన సంద్రోహమైనా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం.**

**ఎస్టీ నుండి లంబాడీలను తొలిగించడం ఎవడి తరం కాదు.లంబాడీల ఆత్మగౌరవం దెబ్బ తీస్తే సహించేదిలేదు.**

**అన్నదమ్ముల కలిసి మెలిసి ఉన్న గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ ప్రయోజనం పొందాలనుకోవడం సరికాదు.**

సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్)సెప్టెంబర్ 14 , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఆదివారం లంబాడీ జేఏసి ఆధ్వర్యంలో భూక్యా రమేష్,లావుడ్య ప్రసాద్ నాయక్ అధ్యక్షతన లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యాడ్ నుండి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన లంబాడీ ఆత్మ గౌరవ ర్యాలీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లంబాడీ జేఏసి నాయకులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,గుగులోత్ రాజేష్ నాయక్,డాక్టర్ శంకర్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ వేలాదిగా తరిలి వచ్చిన లంబాడీ బిడ్డలకు ధన్యవాదములు తెలిపారు.శాంతి ర్యాలీలో వేలాదిగా తరిలి వచ్చిన జనంతో జన సంద్రోహమైన జిల్లా కేంద్రమని తెలిపారు. లంబాడీల పై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని తిప్పికొడుతూ నినాదాలతో హోరెత్తిన్న భద్రాద్రి ఎస్టీ నుండి లంబాడీలను తొలిగించడం ఎవడి తరం కాదని,లంబాడీల ఆత్మగౌరవం దెబ్బ తీయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు.
లంబాడీలు బ్రిటీష్,నిజాం కాలం నుండే ఎస్టీలుగా గుర్తించబడ్డారని, కొత్తగా లంబాడీలు ఎస్టీ కాదని చెప్పడం విడ్డూరంగా ఉందని చెప్పారు.
భారత రాజ్యాంగం అమలులో వచ్చిన రోజునే ఆర్టికల్ 342 ప్రకారం ఆంధ్ర,రాయలసీమ ప్రాంత సుగాలి లు ఎస్టీ లుగా ఉన్నారని, ఇందిర గాంధీ,మాజీ ప్రధాని మంత్రి,కాంగ్రెస్ హయాంలో సుగాలి,లంబాడీ,బంజారాలు ఒక్కటేనని గుర్తించి 1976 ఏరియా రిమూవల్ రెస్ట్రిక్షన్ యాక్ట్ ద్వారా లంబాడీలను ఎస్టీలుగా గుర్తించి ఎస్టీ రిజర్వేషన్ ఫలాలు ఇచ్చారని గుర్తు చేశారు.తెలంగాణ ప్రాంతం నిజాం పాలన లో ఉన్న కారణంగా 1950 నుండి 1976 వరకు సుమారు 26 సంవత్సరాలు తెలంగాణ లంబాడీలు ఎస్టీ రిజర్వేషన్ ఫలాలు పొందలేక పోయామని వాపోయారు.
సోకాల్డ్ నాయకులు తెల్లం.తన ఓటమి తేటతెల్లం అయ్యిందని తెలిసి అన్నదమ్ముల కలిసి మెలిసి ఉన్న గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ ప్రయోజనం పొందాలనుకోవడం సరికాదని హెచ్చరించారు.స్వలాభం కోసమే తెల్లం,సోయం గిరిజన తెగల మధ్య చిచ్చు పెడుతున్నారని తెలుసుకొని, ఇద్దరిని ఆదివాసీ సమాజం నమ్మడం లేదని,వీళ్ళ వెనక ఉండి నడిపించే అదృశ్య శక్తులు ఎవరో లంబాడీ సమాజానికి తెలుసని వారిని వెంటాడి మరీ ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని హెచ్చరించారు.
అన్నదమ్ముల ఉండి ఎవరి వాటా వాళ్ళు పంచుకుందాం రండని భద్రాద్రి కొత్తగూడెం లంబాడీ జేఏసి పిలుపు ఇచ్చారు
.
ఈ ర్యాలీ లో స్వరాజ్ నాయక్,హుస్సేన్ నాయక్,సంజీవ్ నాయక్,డాక్టర్ రాజ్ కుమార్,వీరు నాయక్,డాక్టర్ వెంకన్న,లాల్సింగ్ నాయక్,కిషన్ నాయక్,కాన్షీరాం,రాములు,హాతీరామ్,రవి రాథోడ్,లాలు నాయక్,హుస్సేన్ నాయక్,జంకిలాల్,రవి,శంకర్ నాయక్,వీరన్న,నాగరాజు,కిషన్ నాయక్,గణేష్ రాంచందర్ నాయక్ జనార్దన్ నాయక్,మంగిలాల్,కేశవ,గడ్డం శ్రీను,శ్రీను,రాంబాబు నాయక్ దేవీలాల్,ఉపేందర్,బాలకృష్ణ,బాబూలాల్,యమున,మోతీలాల్ ,లక్ష్మి బాయి,రుక్మిణి బాయి,ఆమని,సుశీల,పార్వతి,సక్రు,బాలు,దేవిసింగ్,మూడ్ బాలాజీ,హరిలాల్,పూర్ణచందర్ ,తదితరులు పాల్గొన్నారు

# జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కోచింగ్ తో టీచర్ ఉద్యోగాలు సాధించిన వారికి సత్కారం



జగ్గంపేట, సి కే న్యూస్ సెప్టెంబర్ 14: జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా నిర్వహించిన ఉచిత టెట్ డీఎస్సీ కోచింగ్ లో 23 మంది ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించడంతో వారికి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన 23 మంది మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కువమంది ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించాలని ఉద్దేశంతో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా సకల వసతులు కల్పించి బెస్ట్ ఫ్యాకల్టీ, బెస్ట్ మెటీరియల్ తో చక్కని వసతి, భోజన వసతి తో పాటు మా స్వస్థలాలకు వెళ్లేందుకు బస్సులు ఏర్పాటు చేసి మమ్మల్ని ఈ రోజు టీచర్లుగా ఉద్యోగాలు సాధించడానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి, జ్యోతుల నవీన్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు జీవిత కాలం రుణపడి ఉంటామన్నారు. ఫౌండేషన్ డిఎస్సీ కమిటీ సభ్యులు మాట్లాడుతూ తొలి ప్రయత్నంలోనే కార్పొరేట్ కోచింగ్ సెంటర్లకు దీటుగా మంచి రిజల్ట్స్ సాధించామని దీనికి ముఖ్య కారణం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ డెడికేషనని జ్యోతుల నవీన్ అంకిత భావం, జ్యోతుల మణి అన్నపూర్ణల ఆదరించి అన్నం పెట్టడం వలనే సాధించామని అన్నారు. జ్యోతుల మణి, నవీన్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా మీ అందరికీ ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంతో ఏర్పాటైన ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్ కు 400 మంది పైబడి కోచింగ్ తీసుకుంటే 23 మంది ఉపాధ్యాయులుగా ఉద్యోగం సాధించడం చాలా ఆనందంగా ఉందని చాలామంది అర మార్కు, ఒక మార్కు తేడాతో క్వాలిఫై అవ్వకపోవడం చాలా దురదృష్టకరమని అయినా వారికి కూడా మీలాగే ఒక మీటింగ్ ఏర్పాటు చేసి ప్రైవేట్ విద్యాసంస్థల్లోనూ, ప్రైవేటు సంస్థల్లోనూ ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ విద్యార్థులకు విద్యావ్యవస్థ ద్వారా అన్ని మౌలిక వసతులు కల్పించాలని లక్ష్యంతో ఏర్పడిందని అందులో భాగంగా స్కూల్స్ కి బెంచీలు కుర్చీలు, ఫ్యాన్స్ ఏర్పాటు చేయడమే కాకుండా వృద్ధాశ్రమం కూడా ఏర్పాటు చేయాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఆడబిడ్డకు పెళ్ళికానుక, ఆటో కార్మికులకు ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమం ఇలా అనేక కార్యక్రమాలు చేస్తూనే గత నాలుగు సంవత్సరాలుగా ఉచిత అన్నా క్యాంటీన్ జగ్గంపేటలో ఏర్పాటు చేసి కార్యకర్తల సహకారంతో నడిపిస్తున్నామని దీనికి అన్ని విధాల సహకరిస్తున్న నాగేంద్ర చౌదరిని కూడా ఈ సందర్భంగా అభినందిస్తున్నామని అన్నారు. డీఎస్సీ కోచింగ్ కష్టపడి పని చేసిన జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ డీఎస్సీ కోచింగ్ కమిటీ 13 మంది సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, అడప భరత్, కొత్తకొండ బాబు, పోతుల మోహన్ రావు, వీరం రెడ్డి కాశి బాబు, పిల్లా చంటిబాబు,బస్వా వీరబాబు, తోట రవి, కోర్పు సాయి తేజ, గాంధీ, అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, పాలచర్ల నాగేంద్ర చౌదరి, పాఠం శెట్టి రవి, సొసైటీ ప్రెసిడెంట్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కమిటీ సభ్యులు నీలం చక్రధర్, తోలేటి సూర్యనారాయణ, ముమ్మిడివరపు సురేష్, కంటే ఉదయభాస్కర్, గద్దే మారుతి, పడాల బాలాజీ, పుర్వేశ్వరన్న, రఘురామరాజు, అడపా తాతాజీ, సిహెచ్ జోసఫ్, బుద్ధా జి, తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# రాజారెడ్డి.. వర్సెస్ జగన్ .. ఏందిరయ్యా ఇది.. అప్పుడేనా?

రాజకీయ పార్టీల్లో లెగసీ కంటిన్యూ చేయడానికి అన్నా చెల్లెళు పోటీ పడుతున్నారు. ప్రధానంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి రాజకీయ వారసత్వంపై కుటుంబాల్లోనే విభేదాలు తలెత్తాయి. అయితే తండ్రి నుంచి సంక్రమించిన రాజకీయాలకు వారసుడెవరు? అనేది నిర్ణయించేది నేతలు కాదు.. ఆ కుటుంబం కాదన్నది మర్చిపోతున్నారు. వారసుడు తామేనంటూ ప్రకటనలు చేస్తున్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ లోనూ కల్వకుంట్ల కవిత, కేటీఆర్ ల మధ్య విభేదాలు తలెత్తాయి. కేవలం రాజకీయ ఆధిపత్యం కోసమే ఈ కీచులాటలని చెప్పకతప్పదు. ఆంధ్రప్రదేశ్ లోనూ ఎప్పటి నుంచో వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసత్వంపై యుద్ధమే జరుగుతుంది. వైఎస్ షర్మిల, వైఎస్ జగన్ ల మధ్య వార్ నడుస్తుంది. తాజాగా వైఎస్ రాజారెడ్డి వైఎస్ వారసుడంటూ షర్మిల చేసిన వ్యాఖ్యలతో మరోసారి రాజకీయ వారసత్వంపై రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చ జరుగుతుంది.

**రాజకీయ వారసత్వం కోసం...**

సాధారణంగా తండ్రి మరణించిన వెంటనే రాజకీయ వారసత్వం కోసం కొందరు పోటీ పడతారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ కూడా ఇందిరా గాంధీ మృతి తర్వాత రాజీవ్ గాంధీ, రాజీవ్ గాంధీ మరణం తర్వాత రాహుల్ గాంధీ వారసులుగా నిలిచారు. మేనకా గాంధీ వారసత్వంపై విభేదించారు. మేనకాగాంధీ తన వారసుడిగా వరుణ్ గాంధీని రంగంలోకి దించారు. అయితే చివరకు రాజకీయ వారసత్వం సోనియాగాంధీ ఇంటికి చేరుకుంది. మేనకా గాంధీ బీజేలో చేరిపోయారు. ఇక ప్రియాంక ఉన్నప్పటికీ ఆమె వారసత్వం జోలికి పోలేదు. అన్న రాహుల్ గాంధీ మాత్రమే వారసత్వం చేపట్టాలని చెబుతుంది. తమిళనాడులో కరుణానిధి మరణం తర్వాత స్టాలిన్, ఆళగిరి మధ్య వారసత్వ పోరు ప్రారంభమయినా పార్టీతో పాటు అధికారం కూడా స్టాలిన్ చేతుల్లోకి వచ్చింది. ఆళగిరి కనిపించడం లేదు.


**జగన్ సొంత పార్టీ పెట్టుకోవడంతో...**

ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణించిన తర్వాత వైఎస్ జగన్ సొంత పార్టీ పెట్టుకున్నారు. ఆయనను జనం ఆదించారు. 2019 ఎన్నికల్లో అధికారాన్ని కట్టబెట్టారు. అయితే ఇప్పుడు వైఎస్ వారసుడు వైఎస్ రాజారెడ్డి అంటూ తన కుమారుడిని రంగంలోకి దించారు. అయితే రాజారెడ్డి ఇంటిపేరు వైఎస్ కాదంటూ వైసీపీ సోషల్ మీడియాలో పెద్దయెత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. తన భర్త ఇంటి పేరు కుమారుడికే వస్తున్నా వైఎస్ ట్యాగ్ లైన్ వదలడానికి షర్మిల ఇష్టపడటం లేదు. తన కుమారుడికి రాజారెడ్డి అని వైఎస్ నామకరణం చేశారంటూ గుర్తు చేస్తున్నారు. అయితే రాజారెడ్డిని గుర్తించాల్సింది వైఎస్ కుటుంబ సభ్యులు కాదు.. షర్మిల అభిమానులు కాదు.. వైసీపీ వీరాభిమానులు కూడా కాదు. రాజారెడ్డి రాజకీయ ప్రవేశం చేసి వస్తే ఆయనను నేతగా గుర్తించాల్సింది ప్రజలు మాత్రమేనన్న విషయం మరిచిపోయి వ్యవహరిస్తున్నారన్న కామెంట్స్ బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

**కాంగ్రెస్ ఓటు బ్యాంకు మొత్తం...**

వైఎస్ రాజశేఖర్ రెడ్డి బతికున్నంత కాలం కాంగ్రెస్ లోనే ఉన్నారు. పదవి ఉన్నా లేకున్నా ఆయన పార్టీని వీడలేదు. చివరకు రెండుసార్లు ముఖ్యమంత్రి అయ్యారు. కానీ వైఎస్ జగన్ సొంత పార్టీ పెట్టుకున్న తర్వాత కాంగ్రెస్ ఓటు బ్యాంకు మొత్తం వైసీపీకి షిఫ్ట్ అయింది. అంటే వైఎస్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తల్లో ఎక్కువ మంది వైఎస్ వారసుడిగా నాడు జగన్ ను గుర్తించారు. ఇప్పుడు కూడా రాజారెడ్డి రాజకీయాల్లోకి వచ్చినప్పటికీ వారసుడిగా షర్మిల ప్రకటించుకుంటే చాలదు. రేపు రాజారెడ్డి జనంలోకి వచ్చినప్పుడు ఆయనకు కనిపించే ఆదరణ, ఆయన సాధించే గెలుపులు వంటివి మాత్రమే వైఎస్ వారసుడు ఎవరన్నది తేల్చనున్నాయి. రాజారెడ్డి ఇంకా రాజకీయాల్లోకి రాకముందే ఆయన చుట్టూ వారసత్వంపై చర్చ జరుగుతుండటం విచిత్రమనే అనుకోవాలి. వైఎస్ షర్మిల కూడా తాను గత ఐదేళ్ల నుంచి సాధించింది రాజకీయాల్లో ఏమీ లేదని, రాజారెడ్డిని కూడా ఈ మురికి కూపంలోకి ఎందుకు తెస్తున్నారంటూ సోషల్ మీడియాలో వైఎస్ అభిమానులు కామెంట్ చేస్తున్నారు.

# పిల్లల్లో కిడ్నీ రాళ్లు.. కారణాలేంటి? ఎందుకొస్తాయి? వస్తే ఏం చేయాలి?



పెద్దల్లోనే ఎక్కువనుకునే కిడ్నీ రాళ్ల సమస్య ఇటీవల పిల్లల్లోనూ పెరిగిపోతోంది. పుట్టుకతో వచ్చే లోపాలు, జన్యుపరమైన అంశాలకు తోడు మారిపోతున్న జీవనశైలి, ఆహార అలవాట్లు,, అపరిశుభ్రత, విటమిన్ల లోపం వంటివెన్నో దీనికి ఆజ్యం పోస్తున్నాయి. పెద్దవారికైనా, పిల్లలకైనా కిడ్నీ రాళ్ల బాధ ఒకటే గానీ చిన్నారుల్లో దీన్ని గుర్తించటం కాస్త కష్టం. నొప్పి ఎక్కడ్నుంచి వస్తోందో, ఎటు నుంచి ఎటు వెళ్తోందో పిల్లలు సరిగా చెప్పలేరు. ఈ నేపథ్యంలో పిల్లల్లో కిడ్నీ రాళ్లు , వాటితో కలిగే నష్టాలు, నివారణ మార్గాల గురించి తెలుసుకొని ఉండటం ఎంతైనా అవసరం.

**ఎక్కడివీ రాళ్లు?**

కిడ్నీలో రాళ్లు ఎక్కడో బయటి నుంచి వచ్చి చేరేవి కావు. లోపల తయారయ్యేవే. నీటిలో బాగా ఉప్పు వేసి మరిగించారనుకోండి. కొంతసేపటికి నీరంతా ఇగిరిపోయి.. గిన్నెలో ఉప్పు రాళ్లు ఏర్పడతాయి కదా. కిడ్నీ రాళ్లూ ఇలాగే తయారవుతాయని అనుకోవచ్చు. వీటికి మూలం– మూత్రంలో క్యాల్షియం, ఆక్సలేట్, యూరిక్ ఆమ్లం వంటి లవణాలు, ఖనిజాలు, రసాయనాల స్థాయులు పెరగటం. దీంతో మూత్రం చిక్కబడుతుంది. క్రమంగా దానిలోని లవణాలు, రసాయనాలన్నీ చిన్న చిన్న స్ఫటికాలుగా గూడుకట్టుకోవటం ఆరంభిస్తాయి. ఇవి మొదట్లో కిడ్నీలో మూత్రం నిల్వ ఉండే వ్యవస్థలో పోగుపడి.. లోపలి పైపొర మీద అంటుకుంటాయి. దాని మీద మరొక స్ఫటికం.. దానిపై మరోటి.. ఇలా చేరుకుంటూ వచ్చి, చివరికి రాళ్ల మాదిరిగా గట్టిపడిపోతాయి.

**లక్షణాలు**

నొప్పి, మంట: మూత్రనాళం ఒంపుల్లో రాళ్లు చిక్కుపడితే తీవ్రమైన నొప్పి తలెత్తుతుంది. నొప్పి నడుం దగ్గర పక్కలవైపు మొదలై.. గజ్జల వరకూ పాకుతుంది. మూత్రం పోస్తున్నప్పుడు మంట పుట్టొచ్చు. చిక్కేంటంటే– నొప్పి పుడుతున్నా పిల్లలు ఎక్కడ్నుంచి వస్తుందో సరిగ్గా చెప్పలేకపోవటం. నొప్పి ఎక్కడ్నుంచి వస్తుందని అడిగితే కడుపు చూపిస్తారు. దీంతో ఒక్కోసారి అపెండిక్స్ వాపుగానూ పొరపడొచ్చు.

మూత్రం సరిగా రాకపోవటం: ముఖ్యంగా మూత్రనాళంలో గానీ మూత్రమార్గంలో గానీ రాయి చిక్కుపడితే మూత్రం పోయటానికి ఇబ్బంది పడతారు. కొన్నిసార్లు మూత్రంలో రక్తం కనపడొచ్చు.

వాంతి, వికారం: సమస్య తీవ్రంగా ఉంటే వాంతి, వికారం వేధిస్తుంటాయి.

తరచూ మూత్రం: పిల్లలు తరచుగా మూత్రం పోస్తుంటారు. కొంతమంది మగపిల్లలు అదేపనిగా అంగాన్ని పట్టుకొని లాగుతుంటారు.

**జ్వరం:** మూత్రం నిల్వ ఉండటం వల్ల ఇన్‌ఫెక్షన్ తీవ్రమైతే జ్వరం, చలి, బలహీనత ముంచుకురావొచ్చు. మూత్రం చెడువాసన కొట్టొచ్చు.

**దుష్పరిణామాలతో జాగ్రత్త!**

కిడ్నీ రాళ్లు ఇతరత్రా దుష్ప్రభావాలకూ దారితీస్తాయి. మూత్రనాళంలో అడ్డంకి మూలంగా మూత్రం వెనక్కి వెళ్లిపోయి కిడ్నీ వాపు (హైడ్రోనెఫ్రోసిస్) తలెత్తొచ్చు. చివరికిది కిడ్నీ దెబ్బతినటానికీ దారితీయొచ్చు.

మూత్రాశయంలో మూత్రం ఎక్కువసేపు నిల్వ ఉంటే దీర్ఘకాల ఇన్‌ఫెక్షన్ (సిస్టైసిస్) రావొచ్చు.

మూత్రనాళం సంకోచించటం వల్ల ఇతర అవయవాలకు దారులు (ఫిస్ట్యులా) ఏర్పడొచ్చు.

మూత్రాశయం ఉబ్బిపోయి తరచూ మూత్రం రావొచ్చు.

**ప్రధానంగా నాలుగు రకాలు**

కిడ్నీ రాళ్లలో ప్రధానంగా నాలుగు రకాలు కనబడుతుంటాయి.

క్యాల్షియం రాళ్లు: మూత్రంలో క్యాల్షియం, ఆక్సలేట్, యూరియా మోతాదులు అధికంగా.. సిట్రేట్ చాలా తక్కువగా ఉండడం వల్ల ఇవి ఏర్పడతాయి.

స్ట్రువైట్ రాళ్లు: వీటికి మూలం దీర్ఘకాల మూత్ర ఇన్‌ఫెక్షన్లు. ఇన్‌ఫెక్షన్ కారక బ్యాక్టీరియా మూత్రంలో రసాయనాల స్థాయులను అస్తవ్యస్తం చేయటం వల్ల ఇవి పుట్టుకొస్తాయి.

యూరిక్ ఆమ్లం రాళ్లు: మూత్రంలో ఆమ్ల గుణం పెరిగినప్పుడు యూరిక్ ఆమ్లం ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. ఇది స్ఫటికాలుగా మారి రాళ్లు ఏర్పడతాయి.

**సిస్టిన్ రాళ్లు:** జన్యుపరంగా కొందరికి రక్తంలోని సిస్టిన్ రసాయనం సరిగా బయటకు వెళ్లిపోదు. ఫలితంగా దీని మోతాదులు పెరిగి రాళ్లుగా మారుతుంటాయి.

**కారణాలు ఎన్నెన్నో..**

పుట్టుకతో వచ్చే మూత్రకోశ లోపాల దగ్గర్నుంచి విటమిన్ల లోపం, ఆహార అలవాట్ల వరకూ ఎన్నెన్నో కారణాలు కిడ్నీరాళ్లకు దారితీయొచ్చు.

జన్యుపరంగా: కొందరికి జన్యుపరంగా మూత్రంలో సిస్టిన్ ఎక్కువగా పోవటం రాళ్లకు దారితీయొచ్చు.

మూత్రం ఆపుకోవటం: టీవీ చూస్తూనో, ఆటల్లో మునిగిపోయో కొందరు చాలాసేపు మూత్రం ఆపుకొంటూ ఉంటారు. ఇలా మూత్రం నిల్వ ఉంటే ఇన్‌ఫెక్షన్లు రావొచ్చు. లవణాలు పెద్దమొత్తంలో పేరుకుపోవచ్చు. ఇవి రెండూ రాళ్లకు దారితీసేవే.

నీటిశాతం తగ్గటం: పిల్లలు ఏదో వ్యాపకంలో మునిగిపోయి నీళ్లు తాగటం మరచిపోతుంటారు. కొందరికి చిన్నపేగుల్లో ఇన్‌ఫెక్షన్ల మూలంగానూ ద్రవాలు సరిగా గ్రహించక ఒంట్లో నీటిశాతం తగ్గొచ్చు. దీంతో మూత్రం గాఢంగా, చిక్కగా తయారై.. రాళ్లు ఏర్పడే ప్రమాదముంది.

ఉప్పు ఎక్కువగా తినటం: ప్రస్తుతం జంక్‌ఫుడ్ తినటం ఎక్కువైంది. పేద కుటుంబాల్లో పచ్చళ్ల వంటివి తినటమూ ఎక్కువే. వీటిల్లో ఉప్పు (సోడియం) పెద్దమొత్తంలో ఉంటుంది. సోడియంతో మూత్రంలో క్యాల్షియం మోతాదులు పెరిగిపోయి రాళ్లకు దారితీయొచ్చు.

యూరిక్ ఆమ్లం పెరగటం: జంతువుల ప్రోటీన్ మూలంగా యూరిక్ ఆమ్లం ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. మూత్రంలో దీని మోతాదులు పెరిగిపోయి రాళ్లు ఏర్పడొచ్చు. మూత్రంలో ఎక్కువ ఆమ్ల స్వభావం ఉన్నా ఇవి ఏర్పడొచ్చు.

మూత్రనాళం ఇరుకు: కొందరికి పుట్టుకతో మూత్రనాళంలో కొన్నిచోట్ల సన్నగా, ఇరుకుగా ఉంటుంది. కొందరికి కిడ్నీ, మూత్ర నాళం కలుసుకునే చోట అడ్డంకి ఉండొచ్చు. దీంతో మూత్రం కిందికి సరిగా వెళ్లక, ఎక్కువసేపు నిల్వ ఉండటం వల్ల ఇన్‌ఫెక్షన్లు.. ఫలితంగా రాళ్లు ఏర్పడొచ్చు.

**ఊబకాయం:** ఇది ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. దీంతో మూత్రంలో క్యాల్షియం మోతాదులూ ఎక్కువవుతాయి. ఇది రాళ్ల ముప్పు పెరిగేలా చేస్తుంది.

కొన్ని మందులు: అసిటిజోలమైడ్, యాంటాసిడ్లు, గ్లూకోకార్టికాయిడ్ల వంటి మందులూ రాళ్లకు దారితీయొచ్చు. మూర్ఛతో బాధపడేవారు ఎక్కువగా మందులు తీసుకోవటమూ కారణం కావొచ్చు.

వెన్నుపాము లోపాలు: వెన్నుపాము లోపాలతో పుట్టిన పిల్లల్లో మూత్రాశయం సరిగా పనిచేయకపోవటం మూలంగా మూత్రం ఎక్కువసేపు అక్కడే ఉండిపోయి రాళ్లు ఏర్పడొచ్చు.

నివసించే ప్రదేశం: భూగర్భంలో 'కఠిన జలం' ఉన్న ప్రాంతాల్లో నివసించేవారికి కిడ్నీ రాళ్లు వచ్చే అవకాశం ఎక్కువ.

పేదరికం: పేద పిల్లలకు కిడ్నీ రాళ్ల ముప్పు ఎక్కువ. దీనికి ప్రధాన కారణం అపరిశుభ్రత, సరైన పోషకాహారం తీసుకోకపోవటం.

విటమిన్ ఎ లోపం: విటమిన్ ఎ లోపం మూలంగా మూత్రాశయం లోపలి గోడ పొరలు పొరలుగా ఊడుతుంటుంది. వీటిల్లో ఏదైనా పొర ఎక్కడైనా స్థిరపడితే దాని చుట్టూ వ్యర్థాలు పేరుకుపోయి చివరికి రాయిగా మారుతుంది.

**నిర్ధారణజి**

నొప్పి, మూత్రం మంట వంటి లక్షణాలతోనే కిడ్నీ రాళ్లను అనుమానిస్తారు. రాళ్లు ఉన్నట్టు అనిపిస్తే తగు పరీక్షలు చేసి నిర్ధారణ చేయాల్సి ఉంటుంది.

ఎక్స్‌రే: ఇది ప్రధానమైన పరీక్ష. మూత్రకోశం ఎక్స్‌రే తీస్తే రాళ్లు ఎక్కడున్నాయనేది తెలుస్తుంది. 80% వరకు రాళ్లు ఎక్స్‌రేలోనే కనపడతాయి. అవసరమైతే అల్ట్రాసౌండ్, సీటీస్కాన్ పరీక్షలూ చేయాల్సి వస్తుంది. వీటితో రాయి ఉందా లేదా? ఉంటే ఎక్కడుంది? మూత్రపిండాలు ఎలా పనిచేస్తున్నాయి? ఎక్కడైనా ఉబ్బాయా? అనేవి బయటపడతాయి.

మూత్రపరీక్ష: రసాయనాలు, లవణాల మోతాదులు.. ఇన్‌ఫెక్షన్ కారక బ్యాక్టీరియా ఇందులో తెలుస్తాయి.

మూత్ర పరిమాణం: పిల్లల విషయంలో 24 గంటల వ్యవధిలో మూత్రం ఎంత వస్తోందనేది చూడటం చాలా ముఖ్యం. థైరాయిడ్ పరీక్ష: అవసరమైతే పారాథైరాయిడ్ గ్రంథి పనితీరు పరీక్ష చేస్తారు.

**చికిత్స– రాయిని బట్టి..**

చిన్న చిన్న రాళ్లు వాటంతటవే బయటకొచ్చేస్తాయి. కొన్నిసార్లు ఇవి మూత్రనాళంలో, మూత్రమార్గంలో చిక్కుకొని పోవచ్చు. కొన్ని రాళ్లు.. ముఖ్యంగా ఆక్సలేట్ రకం రాళ్లు కిడ్నీ లోపలి పొర కణజాలానికి కరచుకొని అలాగే ఉండిపోతుంటాయి. పెద్దగానూ అవుతుంటాయి. అందువల్ల రాయి పరిమాణం, అది ఎక్కడుంది? ఇతరత్రా ఇబ్బందులేంటి? అనేవి దృష్టిలో పెట్టుకొని చికిత్స చేయాల్సి ఉంటుంది.

**చిన్నరాళ్లకు..**

సాధారణంగా 3–5 మి.మీ. సైజు రాళ్ల విషయంలో పెద్దగా కంగారు పడాల్సిన పనిలేదు. పిల్లలు నీళ్లు ఎక్కువగా తాగేలా చూసుకుంటే క్రమంగా బయటకు వచ్చేస్తాయి. అదే రాయి కాస్త పెద్దగా (5–8 మి.మీ.) ఉందనుకోండి. మూత్రపిండాలు సరిగా పనిచేస్తూ.. పెద్దగా వాపు, నొప్పి లేవనుకోండి. ఇలాంటి పరిస్థితుల్లో నొప్పి మాత్రలు, నార్కొటిక్స్‌తో మంచి ఉపశమనం లభిస్తుంది. వాంతి, వికారం తగ్గటానికి తగు మందులు వాడుకోవాల్సి ఉంటుంది.

**పెద్దరాళ్లకు..**

రాళ్లు 8 మి.మీ. కన్నా పెద్దగా ఉండి.. మూత్రపిండాల పనితీరు దెబ్బతింటూ.. తీవ్రమైన నొప్పి (రీనల్ కోలిక్), జ్వరం వేధిస్తున్నట్టయితే వెంటనే రాళ్లను బయటకు తీయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆపరేషన్ అవసరం లేకుండానే రాళ్లను తొలగించే పద్ధతులు అందుబాటులో ఉన్నాయి.

ఎక్స్‌ట్రాకార్పొరల్ షాక్ వేవ్ లిథోట్రిప్సీ: ఇందులో బయటి నుంచి శబ్ద లేదా షాక్ తరంగాల సాయంతో రాళ్లను పగలగొడతారు. దీంతో అవి ముక్కలు ముక్కలై మూత్రం ద్వారా పడిపోతాయి. ముక్కలు లోపల చిక్కుకోకుండా మూత్రనాళంలో స్టెంట్ అమర్చుతారు. దీంతో అవి తేలికగా బయటకు వచ్చేస్తాయి. ఈ చికిత్సకు సుమారు 45 నిమిషాలు పడుతుంది.

యురెతెరోస్కోపిక్ పద్ధతి: మూత్రనాళంలో రాయి చిక్కుకున్నవారికిది ఉపయోగపడుతుంది. ఇందులో మూత్రమార్గం ద్వారా యురెతోరోస్కోపీని లోపలికి పంపించి రాయిని తీయొచ్చు లేదా పగలగొట్టొచ్చు.

ఆపరేషన్: 2 సెం.మీ. కన్నా ఎక్కువుండే రాళ్లకు కీహోల్ విధానంలో చిన్న రంధ్రం చేసి లోపలికి వెళ్లి రాయిని ముక్కలు చేయాల్సి ఉంటుంది. కిడ్నీలో మూత్రనాళం కలిసే చోట ఏర్పడే రాళ్లు (స్టాగ్‌హార్న్) కదలకుండా అక్కడే అతుక్కుపోతాయి. ఇలాంటివాటిని చిన్న కోతతో నెఫ్రోలిథాటమీ పద్ధతిలో ఆపరేషన్ చేసి తీస్తారు.

**నివారణ ఉత్తమం**

నీళ్లు, ద్రవాలు ఎక్కువగా తీసుకునేలా చూడాలి.

కూల్‌డ్రింకుల వంటి వాటికి దూరంగా ఉంచటం మంచిది.

ఉప్పు, కొవ్వులు మితంగా తినేలా చూసుకోవాలి.

రోజూ తప్పకుండా ఆరుబయట ఆటలు ఆడేలా ప్రోత్సహించాలి.

రాళ్లు ఏర్పడే స్వభావం ఉన్న పిల్లలకు టమోటా, క్యాబేజీ, పాలకూర తక్కువగా ఇవ్వాలి.

# ఆ నటికి థర్డ్ క్లాస్ లోనే ఉప్పెనొచ్చిపోయింది!




క్రష్ లేని హీరోయిన్ ఉండదు. స్టార్ హీరోలపై నవతరం భామల క్రష్ ఎప్పటికప్పుడు రివీల్ చేస్తూనే ఉంటా రు. సినిమాల్లోకి రాకముందే? స్కూల్.... కాలేజ్...జాబ్ చేస్తోన్న సమయంలోనూ భామా మణుల క్రష్ విష యాలు ఎంతో ఓపెన్ గా చెబుతుంటారు. సినిమాల్లోకి వచ్చిన తర్వాత హీరోలపై క్రష్‌ని అంతే ఓపెన్ అవుతుంటారు. తాజాగా కృతిశెట్టి క్రష్ గురించి రివీల్ చేసింది. బేబమ్మకు ఏ హీరోపై క్రష్ లేదు కానీ ..స్కూల్లో ఉన్న సమయంలో స్నేహితుడి స్నేహితుడిపై మాత్రం క్రష్ ఉండేదని తెలిపింది.

**క్రష్ లేని హీరోయిన్:**

స్కూల్ అంటే హైస్కూల్ కూడా కాదు. ఎలిమెంట్రీ స్కూల్ క్రష్ ఇది. మూడవ తరగతి చదువుతోన్న సమ యంలో ఉన్న క్రష్ ఇది. తొలిసారి అబ్బాయిపై క్రష్ అన్నది ఉప్పొనొచ్చినట్లు వచ్చి పోయిందని తెలిపింది. ఆ తర్వాత ఎవరి మీద ఎలాంటి క్రష్ లేదని తెలిపింది. స్కూల్..కాలేజ్..సినిమాల్లోకి వచ్చిన తర్వాత ఎవరైనా? అంటే ఛాన్సే లేదని తేల్చేసింది. అంటే బేబమ్మకు ఏ హీరోపైనా క్రష్ లేదని క్లియర్ చెప్పినట్లు. ఇక ఈ కన్నడిగ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు.

**అంచనాలు తారుమారు:**

టాలీవుడ్ కి తారా జువ్వలా దూసుకొచ్చినా? కెరీర్ ని మాత్రం సక్సస్ ఫుల్ గా కొనసాగించ లేకపోయింది. %-%ఉప్పెన%-% తో మెరిసినా ఆసక్సెస్ ని సరిగ్గా ట్రాక్ ఎక్కించలేకపోయింది. అవకాశాలొచ్చినా? అమ్మడికి సక్సస్ రూపంలో అదృష్టం కలిసి రాలేదు. కృతి అందం. .అభినయానికి పెద్ద స్టార్ అవుతుందనుకున్న వారి అంచనాలు తల్లకిందులయ్యాయి. ప్రస్తుతం కృతి కోలీవుడ్ లో కెరీర్ ని నెట్టికొస్తుంది. అక్కడ మాత్రం మంచి అవకాశాలే అందుకుంటుంది. కార్తీ హీరోగా నటిస్తోన్న %-%వా వత్తైయార్%-% లో నటిస్తోంది.



**టాలీవుడ్ కి టచ్ లో:**

ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. అలాగే నయనతార ప్రొడక్షన్ హౌపస్ లో తెరకెక్కుతోన్న 'లవ్ ఇన్సురెన్స్ కంపెనీ' లో నటిస్తోంది. ఇందులో ప్రదీప్ రంగనాథ్ హీరో. అన్ని పనులు పూర్తి చేసుకుని సెప్టెంబర్ లో రిలీజ్ కానుందీ చిత్రం. అలాగే 'జెన్నీ' అనే మరో చిత్రం లోనూ నటిస్తోంది. ఈ రెండు సినిమాలపై కృతి చాలా ఆశలు పెట్టుకుంది. సక్సస్ తో కోలీవుడ్ లో స్ట్రాంగ్ గా నిలబడాలని చూస్తోంది. అక్కడ విజ యాలతో టాలీవుడ్ లోనూ కంబ్యాక్ అవ్వాలని చూస్తోంది. ఇక్కడ అవకా శాలు వదిలేయలేదు. పాత పరిచయాలతో కొత్త అవకాశాల కోసం ప్రయత్నిస్తోంది.




## నేషనల్ క్రష్ తప్ప ఇంకెవ్వరూ పోటీలో లేరా!



సౌత్ లో ఎన్ని సినిమాలు చేసినా? అంతిమంగా బాలీవుడ్ లో స్థిరపడాలి అన్నది ప్రతీ హీరోయిన్ కల. ఈనేపథ్యంలో నటీమణులంతా బాలీవుడ్ అంటే ఆసక్తి చూపిస్తుంటారు. సౌత్ భామలు సైతం బాలీవుడ్ అవకాశాల కోసమే ఎదురు చూస్తారు. వచ్చాయంటే సౌత్ లో ఎంత బిజీగా ఉన్నా వాటిని వదిలేసి మరీ వెళ్లిపోతుంటారు. అక్కడ వచ్చే ఆదాయం మిగతా పరిశ్రమలకంటే అధికంగా ఉంటుంది.సెలబ్రిటీ లైఫ్ మరింత రిచ్ గా ఉంటుంది. బాలీవుడ్ అంటే పెద్ద ఇండస్ట్రీ కూడా. తక్కువ సమయంలోనే ఎక్కువ సంపాదించే అవకాశం బాలీవుడ్ లో ఉంటుంది.

**అవకాశాలు కష్టమేనా:**

అందుకే దక్షిణాది పరిశ్రమలో ఎన్ని సినిమాలు చేసినా చాలా మంది హిందీకి వెళ్లలేకపోయామనే నిరుత్సాహన్ని వ్యక్తం చేస్తుంటారు. సమంత, కీర్తి సురేష్, రష్మికా మందన్నా ఇప్పటికే బాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. శ్రీలీల కూడా హిందీకి ఎంట్రీ ఇచ్చింది. ఇంకా మరికొంత మంది భామలు ముంబై కి చేరుకున్నారు. కానీ వీళ్లలో రష్మిక మదన్నా తప్ప ఇంకెవ్వరూ బాలీవుడ్ భామలతో పోటీ పడలేకపోతున్నారు? అన్నది వెలుగులోకి వచ్చింది. అవకాశాల కంటే ముందే మీడియా అటెన్షన్ డ్రా చేయడంలోనూ రష్మిక మినహా ఎవరూ కాంపిటీషన్ లో కనిపించలేదన్నది తాజా సమాచారం.

**ఎలివేషన్ ఏదీ వర్కౌట్ అవ్వలేదు:**

ఉత్తరాది భామలతో పోలిస్తే దక్షిణాది భామలు గ్లామర్ ఎలివేషన్ పరంగా ఎంత మాత్రం పోటీ ఇవ్వలేక పోతున్నారు. అందులో సక్సెస్ అయిది రష్మిక మాత్రమేనని మిగతా వారంతా అక్కడ కల్చర్ కు అల వాటు పడలేకపోతున్నారు. సమంత రెండుళ్లగా బాలీవుడ్ లోనే ఎక్కువగా తిరుగుతోంది. సినిమాలు చేయకపోయినా? అమ్మడి ఫోకస్ అంతా అక్కడే ఉంది. వీలైనంత వరకూ ఎక్స్ పోజ్ అయ్యే ప్రయత్నం చేస్తుంది. కానీ సామ్ ఎలివేషన్ ఏది? వ్యక్తిగత హైప్ తీసుకు రావడం లేదు.

**రష్మిక మాత్రమేనా:**

కీర్తి సురేష్ కూడా నిబంధనలు సడలించిందనే ప్రచారం తప్ప అక్కడ భామలకు ధీటుగా ముందుకెళ్ల లేకపోతుంది. ముంబై బ్యూటీ పూజా హెగ్డే పెట్టాల్సిన ఎఫెర్ట్ అంతా ఎప్పుడో పెట్టేసింది. కానీ ఆ బ్యూటీ కూడా కాంపిటీషన్ లో లేదు. తెలుగు అమ్మాయి శ్రీలీల కూడా అక్కడ కల్చర్ కు అలవాటు పడటం అంత సులభం కాదు. వీళ్లందరిలో ఉన్నంతలో రష్మిక బెటర్ గా కనిపిస్తుంది. బాలీవుడ్ నవతరం భామలకు మంచి పోటీగా నిలుస్తుంది. మీడియా అటెన్షన్ డ్రా చేయగల్గుతుంది. కొత్త అవకాశాలు అందుకో గల్గు తుంది. ఇదంతా ఎలా సాధ్యమైందంటే? పోటీని తట్టుకుని ముందుకెళ్లింది కాబట్టే అన్నది గ్రహించాలి.